బైక్‌ను ఢీకొట్టిన ట్రాక్టర్

-భార్య, భర్తలకు గాయాలు

మొయినాబాద్, నవంబర్8, ప్రభాతవార్త : ద్విచక్ర వాహనం పై ప్రయాణిస్తున్న భార్య, భర్తలను గుర్తు తెలియని ట్రాక్టర్ ఢీ కోట్టడంతో గాయాలయ్యాయి ఈ సంఘటన మొయినాబాద్ పోలీస్టేషన్ పరిధిలోని ఎమ్మార్వో ఆఫీసు ఎదుట చోటు చేసుకుంది. పోలీసులు తెలిపిన వివరాల్లోకి వెళ్లితే ఆకుల గంగాధర్ (36) మంగవారం సాయంత్రం 4:30 నిమిషాలకు గంగాధర్ మరియు అతని భార్య కళ్యాణి, కూతురు శిరిష ముగ్గురు కలిసి అతని ఎపి.13.ఎడి.6537, గల బైక్ పై పరిగి నుండి హైద్రాబాద్‌కు వెళ్తుండగా మార్గం మధ్యలో మొయినాబాద్ పోలీస్టేషన్ సమీపంలోని ఎమ్మార్వో కార్యాలయం ఎదుట గుర్తు తెలయని ట్రాక్టర్ రాంగ్‌రూట్‌లో నడుపుతు వేరే బైక్‌ను తప్పించబోయి గంగాదర్ బైక్‌కు టక్కర్ ఇవ్వగా రక్తగాయాలయ్యాయి, బాధితుడు ఇచ్చిన ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసుకోని దర్యాప్తు చేస్తున్నట్లు తెలిపారు.

రంగారెడ్డి | వికారాబాద్ | మేడ్చల్
వార్త

అభివృద్ధి పథంలో షాబాద్



బ్రిడ్జి నిర్మాణానికి శంకుస్థాపన చేస్తున్న జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

-జడ్పీచైర్‌పర్సన్, ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు



సమావేశానికి హాజరైన ప్రజలు

షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త : రోజురోజుకు అభివృద్ధిపథంలో షాబాద్ మండలం ముందుకెళ్తోందని జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, ఎమ్మెల్యేలు యాదయ్య, నరేందర్‌రెడ్డిలు తెలిపారు. మంగళవారం మండల పరిధిలోని చర్లగూడ గ్రామానికి వెళ్లే బ్రిడ్జి నిర్మాణానికి రూ. 2కోట్లు, చర్లగూడ నుంచి మరియాపూర్ వరకు ఫార్మేషన్ రోడ్డు పనులకు రూ.40లక్షలు అదే విధంగా అప్పల్లిగూడ స్టేజీ నుండి చర్లగూడ వరకు రీబీటీ నిర్మాణానికి రూ.36లక్షలతో పనులకు జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి శంకుస్థాపన చేశారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... టీఆర్ఎస్ ప్రభుత్వం హయంలో షాబాద్ మండలం రోజురోజుకు అభివృద్ధి పథంలో ముందుకెళ్తోందన్నారు. చర్లగూడ గ్రామ ప్రజలు ఎన్నో ఏళ్లుగా ఎదురుచూస్తున్న బ్రిడ్జి నిర్మాణ కలను ప్రస్తుతం నేరవేరుతుందని, దీనికంతటికి జడ్పీటీసీ అవినాష్‌రెడ్డి ఎంతో కృషి చేశారన్నారు. రాష్ట్ర ప్రభుత్వం ప్రతి పల్లెను అన్ని రంగాల్లో అభివృద్ధి చేసేలా కృషి చేస్తుందన్నారు. శంషాబాద్ విమానాశ్రయానికి షాబాద్ అతి దగ్గరలో ఉందని మండలంలో హైతాబాద్, సీతారాంపూర్‌లో పలు కంపెనీలు రావడంతో యువతకు ఉపాధి లభిస్తుందన్నారు. సీఎం కేసీఆర్ తీసుకువచ్చిన సంక్షేమ పథకాలు దేశానికే ఆదర్శంగా నిలిచాయన్నారు. ఈకార్య క్రమంలో జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యుడు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్ చైర్మెన్ శేఖర్‌రెడ్డి, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, నాయకులు మహేందర్‌రెడ్డి, కౌకుంట్ల రాజేందర్‌రెడ్డి, నక్క శ్రీనివాస్‌గౌడ్, నర్సింగ్‌రావు, నర్సింహ్మారెడ్డి, దామోదర్‌రెడ్డి, జగన్మోహన్‌రెడ్డి, సర్పంచ్ కౌకుంట్ల పుష్పమ్మ, ఎంపీటీసీ మదుకర్‌రెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీ, గ్రామస్థులు తదితరులు ఉన్నారు.

మా భూములు మేం దున్నుకుంటాం

-100 రోజులుగా న్యాయం కోసం ఆందోళన చేసినా ఎవ్వరూ పట్టించుకోవడం లేదు

-ఇక తమ భూముల్లో సాగు చేసుకుంటూ జీవనం సాధిస్తాం

-చందన్‌వెల్లి, హైతాబాద్ భూనిర్వాసితులు

పోలం దున్నుతున్న రైతులు

షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త : గత వంద రోజులుగా తమకు న్యాయం చేయాలని శాంతియుతంగా నిరసనలు తెలిపిన ఎవ్వరూ పట్టించుకోకపోవడంతోనే మేం మా భూములు దున్నుకుంటున్నామని చందన్‌వెల్లి, హైతాబాద్ భూనిర్వాసితులు తెలిపారు. ప్రభుత్వం తమకు అసైన్డ్ చేసిన భూముల్లో మంగళవారం నాగళ్లు కట్టి దున్నుకున్నారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... తమ భూములకు ప్రభుత్వం ఇచ్చిన ఆర్థిక సాయాన్ని అక్రమార్కులు కాజేసిన ఇప్పటి వరకు ఎవ్వరూ పట్టించుకోవడం లేదన్నారు. గత వంద రోజులుగా శాంతియుతంగా నిరసనలు తెలిపి తమకు న్యాయం చేయాలని కోరినా అధికారులు, ప్రజాప్రతినిధులు పట్టించుకోకపోవడంపై వారు ఆగ్రహం వ్యక్తం చేశారు. ఇక తమ భూములను ఎవరికి ఇచ్చేది లేదని, తమ తాతలు, తండ్రులు సాగుచేసుకుంటూ జీవనం చేసిన ఈ భూముల్లోనే తాము పంటలు పండించి బతుకుతామన్నారు. భూములు కోల్పోఇయన తమకు న్యాయపంగా అంతే పరిహారం అందేంత వరకు వెనక్కి తగ్గేది లేదన్నారు. ఈకార్యక్రమంలో భూనిర్వాసితులు సంఘం అధ్యక్షులు నీరటి ఆంజనే యులు, సభ్యులు శోభ, అనంతం, అంతయ్య, ఎల్లేష్, నర్సింలు, దయాకర్, భాగ్యమ్మ, గూడూరు జంగయ్య, గిరిబాబు, బాలమణి, లంబడి కిషన్, అంజయ్య, మల్లేష్, కిష్టయ్య, బాలకృష్ణ, యూసుఫ్, రైతులు క్రిష్ణయ్య, బాలకృష్ణ, హన్మంత్, సత్తయ్య, బేగం, మంజుల, యాదమ్మ, సుగుణమ్మ, పుష్పమ్మ, బుగ్గమ్మ తదితరులు ఉన్నారు.

కీసరగుట్టను సందర్శించి పూజలో పాల్గొన్న మంత్రి మల్లారెడ్డి

కీసరగుట్టను సందర్శించి శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్న రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న తదితరులు

కీసర, నవంబరు 8, ప్రభాతవార్త కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి దర్శించుకుని పూజలు చేశారు. మంగళవారం ఉదయం కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని కీసరగుట్ట శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని ఆయన దర్శించుకుని ప్రత్యేక పూజా కార్యక్రమంలో పాల్గొన్నారు. ఆ తరువాత కీసరగుట్ట ట్రస్ట్ వారు, పూజారులు మంత్రి మల్లారెడ్డిని సన్మానించి సత్కరించారు. ఈ కార్యక్రమంలో కీసర మండల ఎంపిపి ఇందిర, జడ్పీవైస్‌చైర్మన్ వెంకటేశ, సర్పంచు మాధూరి, ఎంపిటిసి నారాయణశర్మ, పిఎస్‌సిఎస్ చైర్మన్ ప్రభాకర్‌రెడ్డి, మండల టిఆర్ఎస్ అధ్యక్షులు జలాల్‌పూర్ సుధాకర్‌రెడ్డి, తదితరులు పాల్గొన్నారు. కార్తీకపౌర్ణమిని పురస్కరించుకుని ఉదయం పలువురు భక్తులు, ప్రజాప్రతినిధులు, నాయకులు శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకున్నారు.

శివకేశవులకు ప్రీతికరం కార్తీకమాసంలో పూజలు

బాలాజీనగర్ గీతామందిర్‌లో కార్తీకదీపాలు వెలిస్తున్న మున్సిపల్ చైర్‌పర్సన్ పావనియాదవ్ (కీసరగుట్టలో శివలింగానికి పూజ)

ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త: ఘట్‌కేసర్ మున్సిపల్ చైర్‌పర్సన్ ముల్లి పావని జంగయ్యయాదవ్ కార్తీకపౌర్ణమి వేడుకల్లో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. కార్తికపౌర్ణమి సందర్భంగా ఆమె కీసరగుట్టలోని శ్రీభవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని శివలింగాలకు పంచామృతాభిషేకం చేశారు. కార్తికమాసంలో శివదర్శనం చేసుకోవడం తో పుణ్యఫలితాలు కల్గుతాయని శైవక్షేత్రాలలో భక్తుల సందడి నెలకొందని పేర్కొన్నారు. ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో ఆమె కౌన్సిలర్ బర్ల శశికళతో కలిసి కార్తీకదీపారాధన నిర్వహించారు. దీపాలు వెలిగించడం ద్వారా పాపాలు తొలగిపోయి పరమశివుని ఆశీస్సులు లభిస్తాయన్నారు.

ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలి

శంకర్‌పల్లి, నవంబర్ 8, ప్రభాతవార్త : తెలంగాణ ముదిరాజ మహాసభ ఆవిర్భావ దినోత్సవం-ప్రపంచ మత్స్యకారుల దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోవాలని మండల ముదిరాజ్ సంఘం అధ్యక్షులు శ్రీనివాస్‌ముదిరాజ్ పిలుపునిచ్చారు. మండలంలోని మీర్జాగూడ గ్రామంలో మంగళవారం పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా-ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా అనే పోస్టర్‌ను విడుదల చేశారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.... ఈనెల 21న ప్రతి గ్రామంలో ముదిరాజ్ సంఘాల వద్ద ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని ఘనంగా జరుపుకోనున్నట్లు తెలిపారు. నవంబర్ 21-2014 సంవత్సరంలో తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవ ఏర్పడిందని గుర్తు చేశారు. సంఘం ఏర్పడిన నాటి నుండి ప్రభుత్వాన్ని ఒప్పించే మెప్పించి మత్స్యకారుల జీవితాలలో గణనీయమైన మార్పు తీసుకువచ్చిన ఘనత సంఘానికే గుర్తు చేశారు. ఈకార్యక్రమంలో ప్రధాన కార్యదర్శి లింగం ముదిరాజ్, మాజీ ఎంపీటీసీ మైసయ్య, నాయకులు శ్రీకాంత్, పాండు, వెంకట్ రామ్, నర్సింలు తదితరులు ఉన్నారు.

పోస్టర్‌ను ఆవిష్కరిస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

దమ్మాయిగూడ మున్సిపాలిటీలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు,ప్రారంభోత్సవాలు

-రాష్ట్ర మంత్రి మల్లారెడ్డి

దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేసిన మంత్రి మల్లారెడ్డి,పాల్గొన్న మున్సిపల్ చైర్‌పర్సన్,పలువురు ప్రజాప్రతినిధులు, అధికారులు,నాయకులు

కీసర, నవంబరు 8,ప్రభాతవార్త దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో పలు అభివృద్ధి పనులకు రాష్ట్ర కార్మికశాఖ మంత్రి సిహెచ్ మల్లారెడ్డి శంకుస్థాపనలు చేశారు. మంగళవారం కీసర మండలం దమ్మాయిగూడ మున్సిపాల్టీ పరిధిలోని వివిధ వార్డులలో మంత్రి పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపనలు చేశారు. ఆ తరువాత 9వ వార్డులోకి కోమటికుంటను మంత్రి సందర్శించి పనులను పర్యవేక్షించి అధికారులకు పలు సూచనలు,సలహాలు ఇవ్వటం జరిగింది. అదే విధంగ 10వ వార్డులో ఈశ్వరయ్య కాలనీఫేజ్2లో 10లక్షల రూపాయలతో సిసి రోడ్డును, 11వ వార్డులో మారుతినగర్ రోడ్డు నెంబరు 5వ వద్ద 10లక్షల రూపాయలతో సిసి రోడ్డును మంత్రి మల్లారెడ్డి ప్రారంభించారు. నాసిక్ చెరువుకట్ట, శ్మశాన వాటిక వద్ద 9లక్షల30వేల రూపాయలతో సిసి రోడ్డు, 15వవార్డులో సాయిశ్రీనివాస్‌నగర్ రోడ్డు నెంబరు 4లో 14లక్షల20వేల రూపాయలతో సిసి రోడ్డు నిర్మాణ పనులకు మంత్రి శంకుస్థాపనలు చేశారు. ఈ కార్యక్రమంలో దమ్మాయిగూడ మున్సిపల్ చైర్‌పర్సన్ పసుపతి ప్రణిత శ్రీకాంత్‌గౌడ్, నాగారం చైర్మన్ చంద్రారెడ్డి,వైస్‌చైర్మన్ నరేందర్‌రెడ్డి, మల్లేశ్‌యాదవ్, కమిషనర్ స్వామి, డిఇ సుమతి, స్థానికకౌన్సిలర్లు సరితా వెంకటేశ, శ్రీలతరామారావు, వెంకటరమణ, నర్సింహ్మారెడ్డి, రమేశ్‌గౌడ్, శ్రీహరిగౌడ్, టిఆర్ఎస్ అధ్యక్షులు తిరుపతిరెడ్డి, ప్రధాన కార్యదర్శి హరిగౌడ్, వర్కింగ్ ప్రసిడెంట్ కిరణ్‌గుప్త, ట్రస్ట్‌బోర్డు మెంబర్ సాయినాథ్‌గౌడ్, మహిళా నాయకులు రాజేశ్వరి, సుజాత, నాయకులు శ్రీకాంత్‌గౌడ్, నరహరిరెడ్డి, కార్తిక్‌గౌడ్, ఖాజామియా, రాములు, నాగారం కౌన్సిలరులన, ఇరిగేషన్ ఏఇ ప్రశాంత్, నాయకులు, కాలనీ ప్రసిడెంట్లు, కాలనీవాసులు, పాల్గొన్నారు.

విలేకరులకు ప్రత్యేక ఆరోగ్య బీమా

- విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి
- మనోహర్ కుటుంబానికి మంత్రి చేయూత

మంత్రిని కలిసిన రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాల జర్నలిస్టులు

రంగారెడ్డి జిల్లా ప్రతినిధి, హైదరాబాద్, నవంబర్ 8, (ప్రభాతవార్త) : రంగారెడ్డి, వికారాబాద్ జిల్లాలలో మీడియాలో పనిచేస్తున్న విలేకరులందరికీ ఆరోగ్య భీమా వర్తింప చేసేవిధంగా వ్యక్తిగతంగా, ప్రభుత్వ పరంగా ప్రత్యేక కృషి చేస్తానని విద్యాశాఖ మంత్రి సబితాఇంద్రారెడ్డి వెల్లడించారు. అన్ని వివరాలు సేకరించి ఏ రీతిలో హెల్త్ ఇన్సూరెన్స్ వర్తింపచేయాలనే విషయంపై త్వరలోనే కార్యాచరణ ప్రణాళిక ఖరారు చేయనున్నట్లు ప్రకటించారు. తీవ్రమైన గుండె నొప్పితో గచ్చిబౌలి కేర్ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న శంషాబాద్ వార్త సీనియర్ రిపోర్టర్ బొడ్డు మనోహర్ ఆరోగ్య పరిస్థితిపై మంగళవారం తన నివాసంలో విలేకరులతో ఆడిగి తెలుసుకున్నారు. ఆయన ఆరోగ్యం విషయంలో ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని వైద్యులకు సూచించారు. మనోహర్ కుటుంబానికి తన వంతు సహాయ సహకారాలు ఉంటాయని ప్రకటించారు. తన వ్యక్తిగత సహాయంగా లక్ష రూపాయల ఆర్థిక సహాయాన్ని అందించారు. ప్రభుత్వానికి, ప్రజలకు అనుసంధాన కర్తలుగా వార్తలను అందిస్తూ సమాజ హితం కోసం పనిచేస్తున్న విలేకరులలో చాలా మంది పేదరికంతో బాధపడుతున్నారని, వారి పట్ల మానవతా దృక్పథంతో ఆలోచించాల్సిన అవసరం ఉందని అభిప్రాయపడ్డారు. తమ ప్రభుత్వం మీడియా జర్నలిస్టులకు అండదండలుగా ఉంటుందని తెలిపారు. ఇక రెండు జిల్లాలలో వివిధ స్థాయిలలో పనిచేస్తున్న విలేకరుల కుటుంబానికి భరోసా ఇవ్వడానికి ఆరోగ్య భీమా పథకాన్ని వర్తింపచేయాలనేది తన ప్రధాన ఉద్దేశమని మంత్రి సబితాఇంద్రారెడ్డి అన్నారు. ఆరోగ్య భీమాను ఏ విధంగా వర్తింపచేయాలనే విషయంపై కసరత్తు పూర్తి అయిందని, త్వరలోనే దీనిపై ఒక నిర్ణయాన్ని వెల్లడిస్తామని టీఆర్ఎస్ యువ నాయకుడు కార్తీక్‌రెడ్డి ప్రకటించారు. ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న మనోహర్ త్వరగా కోలుకోవాలని విద్యాశాఖ మంత్రి సబితా ఇంద్రారెడ్డి ఆకాంక్షించారు. రంగారెడ్డి జిల్లా వర్కింగ్ జర్నలిస్టు సంఘం అధ్యక్షుడు కొంపల్లి శ్రీకాంత్‌రెడ్డి, సీనియర్ పాత్రికేయులు మ్యాదం మధు, శ్రీనివాస్, భుజంగరెడ్డి, భీమయ్య, దామోదర్‌రెడ్డి, సూర్యనారాయణ, బాలు, రఘు, శ్రీకాంత్, చంద్రకాంత్, శివచరణ్, రాము, నర్సింహా, వినయ్, నరేందర్, వినోద్ తదితరులు మంత్రిని కలిసిన వారిలో ఉన్నారు.

సిఐటియు జిల్లా మహాసభలను జయప్రదం చేయాలి

సమావేశంలో మాట్లాడుతున్న సిఐటియు జిల్లా అధ్యక్షులు అశోక్

ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త: కేంద్రప్రభుత్వ విధానాలతో కార్మికుల జీవితాలు దుర్భరంగా మారుతున్నాయని సిఐటియు మేడ్చల్ జిల్లా అధ్యక్షులు ఎర్ర అశోక్ విమర్శించారు. ఘట్‌కేసర్‌లోని సీఐటియు కార్యాలయంలో మంగళవారం సిఐటియు మండల కార్యదర్శి ఎన్. సబిత అధ్యక్షతన సిఐటియు మండల విస్తృతస్థాయి సమావేశం జరిగింది. ఈసందర్భంగా ఈనెల 12, 13 తేదీలలో కుత్బుల్లాపూర్‌లోని జీడిమెట్లలో జరిగే సిఐటియు జిల్లా 3వ మహాసభల నిర్వహణపై నాయకులు చర్చించారు. జిల్లా అధ్యక్షులు అశోక్ మాట్లాడుతూ కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం 29 కార్మికచట్టాలను రద్దు చేసి 4 లేబర్‌కోడ్‌లుగా మార్చి కార్మికులకు అన్యాయం చేస్తుందని దుయ్యబట్టారు. జిల్లా మహాసభలకు కార్మికులు పెద్దసంఖ్యలో హాజరయ్యేలా నాయకులు కృషి చేయాలని ఆయన సూచించారు. ఈసమావేశంలో సిఐటియు జిల్లా నాయకులు చింతల యాదయ్య, గ్రామపంచాయతీ యూనియన్ కార్యదర్శి నరసింహ, చంద్రమౌళి, మున్సిపల్ యూనియన్ కార్యదర్శి దాసు, ఉపాధ్యక్షులు మంజుల, గట్టుమైస మ్మతల్లి ట్రాన్‌స్పోర్ట్ యూనియన్ అధ్యక్షులు శ్రీకాంత్‌గౌడ్, ప్రధానకార్యదర్శి కటమంచి యాదగిరి, మధ్యాహ్నభోజన కార్మికుల యూనియన్ అధ్యక్షులు శ్రీను, ఐద్వా మండల కార్యదర్శి నాగమణి, ధనలక్ష్మి, కాంతమ్మ, శిరీష, బిక్షపతి, కనకరాజు, జగదీష్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

గుడిసెలు వేసుకునేందుకు సిద్ధమవుతున్న లబ్ధిదారులు

లబ్ధిదారులకు సంఘీభావం తెలుపుతున్న బుద్దుల జంగయ్య, తదితరులు

కొందుర్గు, నవంబర్ 8, (ప్రభాతవార్త) : ప్రభుత్వ భూమిలో గుడిసెలు వేసుకునేందుకు లబ్ధిదారులు సిద్దమవుతున్నారు. కొందుర్గు మండల కేంద్రంలో ఎన్నెగడ్డ ప్రభుత్వ భూమిలో గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ఇచ్చిన ఇంటి స్థలాల పట్టా పత్రం పొందిన వారితో పాటు మరికొంత మంది మంగళవారం అక్కడికి చేరుకొని ఒక్కొక్కరికి 100 గజాల చొప్పున కొలతలు చేసుకొని కబ్జా చేసుకున్నారు. రెండు రోజుల్లో గుడిసెలు వేసుకుంటామని లబ్ధిదారులు వివరించారు. ప్రభుత్వ ఉన్నతాధికారులు, ప్రజాప్రతినిధులు స్పందించి ఆ ప్రభుత్వ భూమిని సర్వే చేయించి అర్హులైన లబ్ధిదారులకు ఇంటి స్థలాలు కేటాయించాలని గ్రామస్థులు కోరుతున్నారు. మంగళవారం మధ్యాహ్నం ఎనేగడ్డ భూమికి వ్యవసాయ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి బుద్దుల జంగ య్య, నాయకులు వెంకటయ్య, బందిమ్మ తదితరులు లబ్ధిదారులకు సంఘీభావం ప్రకటించారు.

రామలింగేశ్వరస్వామికి నేతల పూజలు

ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త: కార్తీకపౌర్ణమి సందర్భంగా ఘట్‌కేసర్ మండలానికి చెందిన నేతలు రామలింగేశ్వరస్వామికి పూజలు చేశారు. కీసరగుట్టలోని భవాని రామలింగేశ్వరస్వామిని దర్శించుకొని భక్తి, శ్రద్ధలతో అభిషేకం నిర్వహించారు. మంత్రి మల్లారెడ్డితో పాటు పీర్జాదీగూడ మేయర్ జక్క వెంకట్‌రెడ్డి, ఘట్‌కేసర్‌కు చెందిన కీసరగుట్ట ట్రస్టుబోర్డు డైరక్టర్ మెరుగు నరేశ్‌గౌడ్ పాల్గొనగా సీఎంఆర్ హెల్త్‌సిటి చైర్మన్ చామకూర భద్రారెడ్డి, పోచారం మున్సిపల్ టిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ గొంగళ్ల బాలేశ్, ఘట్‌కేసర్ మున్సిపల్ టిఆర్ఎస్ నాయకులు పల్లె విజయ్‌గౌడ్‌లు స్వామికి అభిషేక పూజల్లో పాల్గొన్నారు. ఈసందర్భంగా ఆలయ ఈఓ సుధాకర్‌రెడ్డి మంత్రి, ప్రజాప్రతినిధులను సత్కరించి ప్రసాదం అందజేశారు.

మంత్రి మల్లారెడ్డితో పాటు రామలింగేశ్వరస్వామికి అభిషేకం చేస్తున్న నాయకులు బాలేశ్, విజయ్

మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్ బదలీ

-జిల్లా నూతన అదనపు కలెక్టర్‌గా అభిషేక్ అగస్త్యాన్ నియామకం

మేడ్చల్ జిల్లా ప్రతినిధి నవంబరు 8, ప్రభాతవార్త మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) డి.జాన్ శ్యాంసన్ బదిలీ అయ్యారు. సోమవారం రాత్రి ఆలస్యంగా బదిలీ ఉత్తర్వులు వెలువడ్డాయి. బదిలీ అయిన జిల్లా అదనపు కలెక్టర్ జాన్‌శ్యాంసన్ ను రాష్ట్ర మున్సిపల్ అడ్మినిస్ట్రేట్ డైరక్టరేట్‌లో రిపోర్టు చేయాలని ఉత్తర్వులో రాష్ట్ర ప్రభుత్వం పేర్కొనటం జరిగింది. ఆయన స్థానంలో మేడ్చల్-మల్కాజ్‌గిరి జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)గా అభిషేక్ ఆగస్త్యాన్ నియమితులయ్యారు. రాష్ట్ర ప్రభుత్వం పలువురు ఉన్నతాధికారుల బదిలీలలో భాగంగ మేడ్చల్ జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు) బదిలీ కావటం జరిగింది. జిల్లా అదనపు కలెక్టర్‌గా పనిచేసిన జాన్‌శ్యాంసన్ (స్థానికసంస్థలు) మంచి పట్టు సాధించటం జరిగింది. గత నెల రోజుల నుంచి జాతీయ పంచాయతీ అవార్డుల కోసం గ్రామపంచాయతీల వారీగ జిల్లాలో ఉన్న 61 గ్రామపంచాయతీల వివరాలు నమోదు, అప్లోడ్ చేయటంలో ప్రత్యేక శ్రద్ధను ఆయన చూపారు. పరిపాలన పరంగ కూడ స్థానిక సంస్థలు గ్రామపంచాయతీలు, మండల పరిషత్‌లు, జిల్లా పరిషత్ పై మంచి పట్టును స్థానిక సంస్థలపై ఆయన సాధించటం జరిగింది.

విద్యార్థిని సృష్టి జూపూడిని లీడర్ అవార్డుతో సన్మానిస్తున్న దృశ్యం

గీతం విద్యార్థినికి మహిళా లీడర్ అవార్డు

పటాన్‌చెరువు, నవంబరు 8, ప్రభాతవార్త: గీతం డీమ్డ్ విశ్వవిద్యాలయం స్కూల్ ఆఫ్ టెక్నాలజీలోని బీటెక్ చివరి ఏడాది విద్యార్థిని సృష్టి జూపూడిని హైద్రాబాద్‌లో జరిగిన వరల్డ్ ఉమెన్ కాంగ్రెస్ వారు తెలంగాణ మహిళా లీడర్ అవార్డును అందచేసినట్లు అవార్డు కమిటి ఒక ప్రకటనలో పేర్కొంది. విద్యార్థిని సృష్టా నిబద్ధత, అత్యుత్తమ ప్రదర్శన, సమాజానికి ఆమె చేసిన కృషికి గుర్తింపుగా అవార్డు అందచేసినట్లు పేర్కొన్నారు. సృష్టి జూపూడి 17 ఏటనే ప్రొఫెషనల్ బ్యాడ్మింటన్ క్రీడాకారిణిగా ప్రపంచ వేదిక (2017, 18 ప్రపంచ ఛాంపియన్ షిప్)లో భారత దేశానికి ప్రాతినిధ్యం వహించిందని గుర్తు చేశారు. బ్రిక్స్ సీసీఐకి గ్లోబల్ బ్రాండ్ అంబాసిడర్‌గా, హబిటాట్ ఫర్ హ్యూమానిటీ ఇండియా యూత్ అంబాసిడర్‌గా సేవలందిస్తున్నారన్నారు. అతి చిన్న వయసులోనే అత్యున్నత పురస్కారాన్ని అందుకున్న సృష్టిని గీతం డైరెక్టర్లు, విభాగాధిపతులు, అధ్యాపకులు, తోటి విద్యార్థులు అభినందించినట్లు ప్రకటించారు.

కార్మిక వ్యతిరేక చట్టాలను కేంద్రం రద్దు చేయాలి

టిఆర్ఎస్‌కెవి నేత వరప్రసాద్‌రెడ్డి

మాట్లాడుతున్న వరప్రసాద్‌రెడ్డి

జిన్నారం, నవంబరు 8, ప్రభాతవార్త: కేంద్ర ప్రభుత్వం కార్మిక వ్యతిరేక చట్టాలను వెంటనే రద్దుచేయాలని టీఆర్ఎస్కెవీ జిల్లా నాయకులు వరప్రసాద్‌రెడ్డి డిమాండ్ చేశారు. రైతు వ్యతిరేక చట్టాలను రద్దు చేసినట్లు కార్మిక వ్యతిరేక చట్టాలను సైతం కేంద్రం రద్దు చేయాలని, చట్టాలను రద్దు చేసే వరకు తమ పోరాటం ఆగదన్నారు. మంగళవారం బొల్లారం పారిశ్రామిక వాడలో ఏర్పాటు చేసిన అఖిలపక్ష కార్మిక సంఘాల సదస్సులో వరప్రసాద్‌రెడ్డి మాట్లాడుతూ కేంద్రం అమలు చేస్తున్న కార్మిక వ్యతిరేక చట్టాలను రద్దు చేసే వరకు కార్మిక సంఘాలు ఏకమై పోరాడాల్సిన అవసరం ఉందని గుర్తు చేశారు. శతాబ్దాల పాటు కార్మికులు పోరాడి సాధించుకున్న 8 గంటల పని వేళలు,కనీస వేతనాలు, సామాజిక భద్రత తొలగింపుకు కేంద్రం కంకణం కట్టుకోవడం విడ్డూరంగా ఉందని దుయ్యబట్టారు. కార్యక్రమంలో కార్మిక సంఘాల నాయకులు మల్లికార్జున్, నరసింహారెడ్డి, రాజయ్య, గోవింద్‌రెడ్డి, వెంకటయ్య, చక్రపాణి, లక్ష్మణ్, నాగిరెడ్డి, పద్మ, హెచ్ఎంఎస్, సిఐటియు, టిఆర్ఎస్కెవి, ఆటో యూనియన్ నాయకులు, మహిళా కార్మికులు పాల్గొన్నారు.

ముదిరాజ్ మహాసభను విజయవంతం చేయాలి

సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు

సంగారెడ్డి మున్సిపాలిటీ, నవంబర్ 8, ప్రభాతవార్త:

మాట్లాడుతూన్న జిల్లా ముదిరాజ్ సంఘం సభ్యులు

తెలంగాణ ముదిరాజ్ మహాసభ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని పల్లె పల్లెకు ముదిరాజ్ జెండా ముదిరాజ్ గుండెల్లో చైతన్య ఎజెండా నినాదంతో ఈనెల 21న ప్రతి గ్రామం, పట్టణంలో ముదిరాజ్ జెండా ఎగరవేయాలని ముదిరాజ్ సంఘం జిల్లా అధ్యక్షులు పులిమామిడి రాజు పిలుపునిచ్చారు. మంగళవారం సంగారెడ్డిలోని ముదిరాజ్ జిల్లా కార్యాలయంలో ఆయన మాట్లాడుతూ నవంబర్ 21న నిర్వహించే ఆవిర్భావ దినోత్సవం, ప్రపంచ మత్స్యకారుల దినోత్సవం వాల్ పోస్టర్లను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ఆవిర్భావ దినోత్సవంను పురస్కరించుకొని జెండా ర్యాలీ నిర్వహించి ఐక్యత చాటలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో జిల్లా కార్యదర్శి సత్యం, ఉపాధ్యక్షులు విజయభాస్కర్, కంది మల్లేశం, జిల్లా కోశాధికారి చాపలు హన్మంతు, జిల్లా ఆర్గనైజరు సుధాకర్, కన్వీనర్ సిహెచన యాదగిరి, కొండాపూర్ మండల కన్వీనర్ ప్రభాకర్, సంగారెడ్డి పట్టణ ప్రధాన కార్యదర్శి పిట్టల రమేష్, ఉపాధ్యక్షులు తిరుమల రావు, జిల్లా నాయకులు, నక్కల శ్రీనివాస్, తలారి శ్రీనివాస్, నర్సింలు, విజయ, వెంకట్, నందు తదితరులు పాల్గొన్నారు.

13న వీరశైవ లింగాయత్ సభ్యులందరికి కార్తీక వనభోజనం

సదాశివపేట, నవంబర్ 8, ప్రభాతవార్త: వీరశైవ లింగాయత్ సమాజం అధ్వర్యంలో కార్తీక మాసం పురస్కరించుకొని 13వ తేదీ ఆదివారం ఉదయం 10గంటలకు ఫల పరిశోధన కేంద్రం సంగారెడ్డిలోని వీరశైవ లింగాయత్ సభ్యులందరికి కార్తీక వనభోజనం, నూతనంగా ఎన్నుకోబడిన కార్యవర్గ సభ్యుల ప్రమాణ స్వీకారం నిర్వహిందం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమానికి సకుటుంబ పరివార సమేతంగా విచ్చేసి కార్యక్రమాన్ని విజయవంతం చేసి మమ్మల్ని ఆశీర్వదించాలన్నారు.

స్థానికులు ఉపాధి ఉద్యోగాలు ఇవ్వడం లేదు

బిజెపి అధ్యక్షులు నాగప్రభు గౌడ్ వెల్లడి

హత్నూర, నవంబర్ 8, ప్రభాతవార్త:

భారతీయ జనతా పార్టీ హత్నూర మండల అధ్యక్షులు నాగప్రభు గౌడ్ విలేకర్లతో ప్రెస్‌మీట్ నిర్వహించారు. ఈ సందర్భంగా నాగప్రభు గౌడ్ మాట్లాడుతూ హత్నూర మండలంలో దాదాపు 15 కంపెనీలు ఉన్న స్థానికులకు విద్యార్హత ఉన్న ఉపాధి ఉద్యోగులు ఇవ్వడం లేదని డిగ్రీలు, పీడీలు చేసిన యువత పొట్టచేతల పట్టుకుని వివిధ ప్రాంతాలకు వలస వెళ్లారని పేర్కొన్నారు. పెద్దస్థాయి ఉద్యోగాల్లో స్థానికులకు ఇవ్వకపోగా లేబర్ హెల్పర్ పనులకు కూడా స్థానికులకు కాదని, స్థానికేతరులకు ప్రాధాన్యం ఇవ్వడం సరైన విధానం కాదని, ఎమ్మెల్యే మదన్‌రెడ్డి ఎన్నికల్లో ఇచ్చిన స్థానికులకు ఉపాధిహామీ విస్మరించడాన్ని అధికార పార్టీ నాయకులు కంపెనీల్లో ఇచ్చే మాముళ్లు తీసుకుంటూ ఇక్కడ ప్రజలను మోసం చేస్తున్నారని విమర్శించారు. కంపెనీలో స్థానికుల కోసం బిజెపి పార్టీ అండగా ఉంటుందని చెప్పారు. ఈ కార్యక్రమంలో బిజెపి హత్నూర మండల ప్రధాన కార్యదర్శి నవిన్, బిజెవైఎం నర్సాపూర్ అసెంబ్లీ కన్వీనర్ నిఖిల్ గౌడ్, హత్నూర మండల బిజెపి నాయకులు ప్రవీణ్ గౌడ్, కొలని రవి, ప్రశాంత్, పేంటేష్, సాయి, వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న నాగప్రభుగౌడ్

దళితుల పాదయాత్రను విజయవంతం చేయాలి

కెవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్

సంగారెడ్డి, నవంబర్ 8 ప్రభాతవార్త: అంబేద్కర్ జెండాను అవమానపర్చిన కంగ్టి మండలంలోని ఏన్కెమూరి గ్రామంలోని అగ్రకులాలకు చెందిన పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని కేవిపిఎస్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు అతిమేల మాణిక్ ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. మంగళవారం నారాయణఖేడ్ పట్టణంలోని అంబేద్కర్‌భవనంలో రౌండ్ టేబుల్ సమావేశం జరిగింది. సమావేశానికి ముఖ్య అతిథిగా హాజరై ఆయన మాట్లాడుతూ అక్టోబర్ 5వ తేదిన ఎన్కెమూరి గ్రామంలో కొందరు అగ్రకులాలకు చెందిన నాయకులు అంబేద్కర్ జెండాను అవమానపరిచారు. అవమానించిన అగ్రకుల పెత్తందారులను వెంటనే అరెస్టు చేయాలని డిమాండ్ చేశారు. అరెస్టు చేయనట్లయితే ఈనెల 14వ తేదీన ఎన్కెమూరి గ్రామం నుంచి కంగ్టినమండల కేంద్రం వరకు దళితుల ఆత్మగౌరవ పాదయాత్ర చేస్తామని ఆయన హెచ్చరించారు. భారత రాజ్యంగ నిర్మాత ప్రపంచ మేదావి అంబేద్కర్ ఫొటోతో ఉన్న జెండాను కొందరు అవమానించిన సంగతి తెలిసిందేనన్నారు. గ్రామానికి చెందిన కొందరు పెత్తందారులను ప్రశ్నించగా ఎనిమిది మంది దళితులపై అక్రమ కేసులుపెట్టడం దారుణమని ఆయన మండిపడ్డారు. ఈనెల 14న జరిగే దళితుల ఆత్మగౌరవ పాదయాత్రలో దళితులు అధిక సంఖ్యలో పాల్గొని విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో కెవిపిఎస్ జిల్లా ఉపాధ్యక్షులు కోటారి నర్సింలు, సీఐటీయు జిల్లా నాయకులు చిరంజీవి, బిఎస్పీ జిల్లాకార్యదర్శి పండరి, లంబాడ హక్కుల పోరాట నాయకులు ప్రకాష్‌రాథోడ్, దళిత నాయకులు గాజులపాడ్ సంతోష్, బిమ్‌సేన, సల్మాన్ రాజు, మోశప్ప, పి.నర్సింలు, శ్రీను, సామేల్, నర్సింలు, దళిత నాయకులు పాల్గొన్నారు.

మాట్లాడుతున్న అతిమేల మాణిక్యం

మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం ప్రత్యేక కృషి : ప్రతాప్‌రెడ్డి

మర్కుక్, నవంబర్ 8 (ప్రభాతవార్త): మత్స్యకారుల అభివృద్ధికి ప్రభుత్వం కృషిచేస్తుందని రాష్ట్ర అటవీ అభివృద్ధి సంస్థ చైర్మన్ వంటేరు ప్రతాప్‌రెడ్డి అన్నారు. మంగళవారం మండల పరిధిలోని పాతూరు, ఇప్పలగూడెం, మర్కుక్ గ్రామాల్లోని చెరువుల్లో ప్రభుత్వం అందించిన ఉచిత చేప పిల్లలను గజ్వేల్ మార్కెట్ కమిటీ చైర్మన్ మాదాసు శ్రీనివాస్, ఎంపిపి పాండుగౌడ్, జెడ్‌పిటిసి మంగమ్మ రాంచంద్రం, స్థానిక సర్పంచ్‌లతో కలిసి వదిలారు. ఈ సందర్భంగా ప్రతాప్‌రెడ్డి మాట్లాడుతూ టిఆర్ఎస్ ప్రభుత్వం మత్స్యకారుల అభివృద్ధి కోసం ఉచితంగా చేపపిల్లల పంపిణీ కార్యక్రమం చేపట్టిందన్నారు. ఉచితంగా అందించిన చేపపిల్లలతో మత్స్యకారులు ఉపాధి పొందుతున్నారని పేర్కొన్నారు. మత్స్య కార్మికులు ఆర్థికంగా అభివృద్ధి చెందాలన్న ఆలోచనతో ముఖ్యమంత్రి కెసిఆర్ వాహనాలను సబ్సిడీపై అందజేస్తున్నారని తెలిపారు. మత్స్యకారులు ప్రభుత్వంఅందజేస్తున్న అవకాశాలను సద్వినియోగం చేసుకోవాలని సూచించారు. కార్యక్రమంలో వైస్ ఎంపిపి బాల్‌రెడ్డి, సర్పంచ్ భాస్కర్, ఎంపిటిసి చైతన్యశంకర్‌రెడ్డి, టిఆర్ఎస్ గ్రామ అధ్యక్షుడు అజయ్, కొండపోచమ్మ డైరెక్టర్ మాధవరెడ్డి, ఆత్మ డైరెక్టర్ సంతోష్‌రెడ్డి, నాయకులు రాజు, బాల్‌నర్సయ్య, మహేష్, మల్లేశ్, ప్రవీణ్, నరేష్, సాయి, ముదిరాజ్ సంఘం నాయకులు లింగ సత్యనారాయణ, తీగుళ్ల స్వామి, దండు సత్తయ్య, పుట్ట రమేష్, పేర్ల బాబు, లింగ స్వామి,శివ, పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లలను వదులుతున్న ఎఫ్‌డిసి చైర్మన్ ప్రతాప్‌రెడ్డి తదితరులు

సిఎంఆర్ఎఫ్ చెక్కులు పంపిణీ

దుబ్బాక, నవంబర్ 8, ప్రభాతవార్త: సీఎం సహాయ నిధి ఆపదలో ఉన్న పేదవారి జీవితాల్లో వెలుగులు నింపాయని టిఆర్ఎస్ పార్టీ సిద్దిపేట జిల్లా అధ్యక్షుడు, మెదక్ ఎంపి కొత్త ప్రభాకర్‌రెడ్డి అన్నారు. మంగళవారం అక్బర్‌పేట భూంపల్లి మండలంలోని తాళ్లపల్లి గ్రామానికి చెందిన గాడిపల్లి వంశీకి రూ. 60 వేలు, టెకులపల్లి శ్రీనివాస్‌రెడ్డికి రూ. 20 వేలు, ఆరెపల్లి గ్రామానికి చెందిన శెట్టి పద్మకు రూ.18 వేలు, పత్తి గౌరవ్వకు రూ. 15 వేల ఐదు వందలు, చెత్తిరి రాజయ్యకు 25 వేలు, దాసర్ల రాంచంద్రంకు 13 వేల ఐదు వందల సిఎం సహాయ నిధి చెక్కులను అందించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రాష్ట్రంలో అత్యధికంగా దుబ్బాకలోనే 234 మంది లబ్ధిదారులకుగాను రూ. 64 లక్షలకు పైగా సిఎం సహాయ నిధి అందించడం జరిగిందన్నారు. ఈ కార్యక్రమంలో పిఎసిఎస్ చైర్మన్ శేర్ల కైలాసం, మండల సర్పంచుల ఫోరం అధ్యక్షుడు సద్ది రాజి రెడ్డి, ఎంపిటిసి మంద చంద్రసాగర్, గ్రామ సర్పంచ్ పోతనక రాజయ్య, శెట్టి కృష్ణమారాజు, ఉప సర్పంచ్ రవి, టెకులపల్లి మల్లారెడ్డి, కొత్త కిషన్ రెడ్డి, చింతల కృష్ణ, సర్పంచుల ఫోరం మాజీ అధ్యక్షుడు జీడిపల్లి రవి, పాతూరి శ్రీనివాస్ గౌడ్, ర్యాకం శ్రీరాములు, చిన్న శ్రీనివాస్ గౌడ్, తదితరులు పాల్గొన్నారు.

బాధిత కుటుంబాలను పరామర్శించిన ఎమ్మెల్యే


బాధిత కుటుంబాలను పరామర్శిస్తున్న ఎమ్మెల్యే రఘునందన్‌రావు

రాయపోల్, నవంబరు 8, ప్రభాతవార్త : రెండు రోజుల క్రితం రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన చింతకింది కవిత, ఇప్ప శ్యామల కుటుంబాలను అలాగే అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొంగరి రాజమణిని దుబ్బాక ఎమ్మెల్యే మాధవనేని రఘునందన్‌రావు మంగళవారం గజ్వేల్‌లో బాధిత కుటుంబాలను పరామర్శించి ఆర్థిక సహాయం అందజేసారు.ఆయన వెంట బిజెపి జిల్లా కార్యవర్గ సభ్యులు రవీందర్‌రెడ్డి, బీజేవైఎం మండల అధ్యక్షులు దయాకర్‌రెడ్డి, నీల స్వామి, గజ్వేల్ రామచంద్రం, సుకేందర్‌రెడ్డి, రాజు తదితరులు ఉన్నారు

బాధిత కుటుంబాలకు మామిడి మోహన్‌రెడ్డి పరామర్శ

రాయపోల్, నవంబరు 8, ప్రభాతవార్త : రెండు రోజుల క్రితం రాయపోల్‌లో రోడ్డు ప్రమాదంలో మృతి చెందిన కుటుంబాలను దుబ్బాక నియోజకవర్గ టీఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు మామిడి మోహన్‌రెడ్డి మంగళవారం పరామర్శించారు.చింతకింది కవిత, ఇప్ప శ్యామల కుటుంబాలను పరామర్శించి 10 వేల రూపాయల చొప్పున ఆర్థిక సహాయం అందజేసారు. అలాగే అదే ప్రమాదంలో తీవ్రంగా గాయపడి ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న కొంగరి రాజమణి ని పరామర్శించి 5 వేల రూపాయల ఆర్థిక సహాయం అందజేసారు.పరామర్శించిన వారిలో టీఆర్ఎస్ నాయకులు రాజి రెడ్డి,జీవన్‌రెడ్డి, రాజుగౌడ్, బాసం నర్సింహారెడ్డి,నవీన్ ఉన్నారు

గోపాల్‌రావు కుటుంబాన్ని పరామర్శించిన ఎమ్మెల్యే

బెజ్జంకి ప్రభాతవార్త ప్రతినిధి

బెజ్జంకి మండలంలోని తోటపల్లి గ్రామ మాజీ సర్పంచ్,టీఆర్ఎస్ నాయకులు పొన్నమనేని గోపాల కిషన్ రావు భార్య ఇటీవల అనారోగ్యంతో మృతి చెందగా మంగళవారం రోజున హైదరాబాద్‌లోని వారి నివాసంలో ఎమ్మెల్యే రసమయి బాలకిషన్ పరామర్శించి సానుభూతి తెలిపారు.ఆయన వెంట టిఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు పాకాల మహిపాల్‌రెడ్డి,నాయకులు తిరుపతి, లక్ష్మన్, శ్రీనివాస్‌గుప్త, రాజు తదితరులు పాల్గొన్నారు.

దహన ఖర్చులను మంజులరెడ్డి ఆర్థిక సహాయం

హుస్నాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త : పట్టణంలోని నల్లరాళ్లవాడకు చెందిన నాగరాజు సోమవారం రోజున రాత్రి రోడ్డు ప్రమాదంలో మరణించారన్న విషయం తెలుసుకున్న సామాజిక సేవకురాలు కర్ణకంటి మంజూలరెడ్డి నాగరాజు అంత్యక్రియలకు రూ 5వేల ఆర్థిక సహాయం అందజేశారు.ఈ కార్యక్రమంలో మంజులక్క యువసేన సభ్యులు సూదుల సురేష్, అనిల్, తుమ్మ రాజు, కాలనీవాసులు సతీష్,శ్రీనివాస్,రాజేష్ పాల్గొన్నారు.

మీసేవా అసోసియోషన్ గౌరవ సలహాదారునిగా సాయిరాం

సిద్దిపేట ప్రభాతవార్త ప్రతినిధి

తెలంగాణ మీసేవ సిద్దిపేట అసోసియోషన్ ఇటీవల మీసేవా ఆపరేటర్లు సిద్దిపేట జిల్లా వ్యాప్తంగా సమావేశమై నూతన కార్యవర్గాన్ని ఎన్నుకున్నారు. ఈ సందర్భంగా గతంలో మీసేవ ఆపరేటర్ల భవిష్యత్తు గురించి పాలసాయిరాం ఎన్నో సలహాలు సూచనలు ఇచ్చిన నేపద్యంలో ఆయనను గౌరవ సలహాదారునిగా ఎన్నుకున్నట్లు ఆపరేటర్లు మంగళవారం రోజున తెలిపారు.ఈ కార్యక్రమంలో మీసేవ సంఘం అధ్యక్షుడు యూసఫ్,కార్యవర్గ సభ్యులు శ్రీకాంత్, మద్దికుంట శ్రీకాంత్, ఫీరోజ్, శంరాచారి, వెంకట్, శ్రీకాంత్ పాల్గొన్నారు.

యాజమానులలో ఉత్సాహాన్ని సృష్టించడమే లక్ష్యం

నాగారం నవంబర్8,ప్రభాతవార్త : హైదరాబాద్‌లో క్యాట్ షో విజయవంతంగా రెండు సంవత్సరాల తర్వాత ఫెలైన్ క్లబ్ ఆఫ్ ఇండియా పెంపుడు జంతువుల ఆహారం మరియు పోషకాహారంలో అగ్రగామిగా ఉన్న మార్స్ పెటకేర్ ఇండియాతో కలిసి నవంబరులో 3వ క్యాట్ షోను నిర్వహించింది.మార్స్ పెట్‌కేర్ దాని బ్రాండ్ విష్కస్ ద్వారా ప్రదర్శనతో అనుబంధించబడింది. ప్రదర్శనలో 200కంటే ఎక్కువ పిల్లులు ఉన్నాయి.వీటిలో పర్షియన్లు,వస్త్రధారణ,స్వభావం మొదలైన వాటి ఆధారంగా ఇద్దరు అంతర్జాతీయ న్యాయమూర్తులు విజేతలను నిర్ణయించారు.ఈ ఈవెంట్ పిల్లి యాజమానులలో ఉత్సాహాన్ని సృష్టించడం,వారు తమ పిల్లి జాతి సహచరులతో నాణ్యమైన సమయాన్ని పొందేలా చేయడం వారితో ఉత్తమ క్షణాలను సంగ్రహించడం కోసం ఉద్దేశించబడింది.డైరెక్టర్ సలీల్ మూర్తి మాట్లాడుతూ...పెంపుడు జంతువుల కోసం మెరుగైన ప్రపంచాన్ని సృష్టించాలనే దాని సంస్థాగత ఉద్దేశ్యంతో మార్స్ పెట్‌కేర్ నడుపబడుతోంది అన్నారు.

28వ రోజుకు చేరుకున్న అయ్యప్ప స్వాముల పాదయాత్ర

తొగుట, నవంబరు 8, ప్రభాతవార్త : సిద్దిపేట జిల్లా కోటిలింగాల అయ్యప్ప సన్నిధానము నుండి శబరిమల అయ్యప్ప సన్నిధానంకు స్వాముల పాదయాత్ర నేటికి 28 రోజులకు చేరుకొని 860 కిలోమీటర్లు కర్ణాటక నుండి తమిళనాడుకు చేరుకుంది.ముస్తాబాద్ గురుస్వామి సలహా పర్యవేక్షణలో గురుస్వామి సంఘం మధుసూధనరెడ్డి ఆధ్వర్యంలో ప్రారంభమైన మహా పాదయాత్ర ఇంకా 440 కిలోమీటర్లు ప్రయాణించి అయ్యప్ప సన్నిధానం చేరుకోనుంది. ఈ సందర్భంగా గురుస్వామి తొగుట మండల వైస్ ఎంపీపీ కాన్గల్ వాస్తవ్యులు బాసిరెడ్డిగారి శ్రీకాంత్‌రెడ్డి మాట్లాడుతూ. సిద్దిపేట జిల్లా ప్రజలు, తొగుట, కాన్గల్ గ్రామ ప్రజలకు అయ్యప్ప కరుణకటాక్షాలు అందాలని కోరుకుంటున్నాని అన్నారు. కార్యక్రమంలో సిద్దిపేట వాస్తవ్యులు కౌన్సిలర్ నాయకం లక్ష్మణ్, మనదీప్‌రెడ్డి,చిన్నగుండవెల్లి సర్పంచ్ రఘోత్తం రెడ్డి, దుబ్బాక మున్సిపల్ కౌన్సిలర్ మూర్తి శ్రీనివాస్‌రెడ్డి, ప్రహ్లాద్‌రావు, నర్సింగ్‌రావు, కన్నెస్వాములు శేఖర్, రాజు, రామస్వామి, స్వాములు పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాలను సద్వినియోగం చేసుకోవాలి

అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతికిరణ్

రేగోడ్, నవంబర్ 8, ప్రభాతవార్త: వరి కొనుగోలు కేంద్రాలను రైతులకు సద్వినియోగం చేసుకోవాలని అందోల్ ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ పేర్కొన్నారు. మంగళవారం రేగోడ్ పిఎసిఎస్ కార్యాలయం వద్ద ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ కొబ్బరికాయ కొట్టి, రిబ్బర్ కట్‌చేసి వరి కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభించారు. అదే విధంగా కొత్వాన్‌పల్లిసెంటర్‌ను పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్ చేతులమీదుగా ప్రారంభించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్ మాట్లాడుతూ రైతులు పండించిన పంటను ప్రభుత్వం ఏర్పాటు చేసిన కొనుగోలు కేంద్రాల్లో రైతులు ధాన్యాన్ని అమ్ముకోవాలని, దళారుల చేతుల్లో మోసపోవద్దని సూచించారు. ప్రభుత్వ ఏర్పాటు చేసిన ఈ అవకాశాన్ని రైతులు సద్వినియోగం చేసుకోవాలన్నారు. కొనుగోలు కేంద్రాల్లో ప్రతి గింజను ప్రభుత్వం కొనుగోలు చేస్తుంద న్నారు. ఎ గ్రేడ్ వడ్లకు 2060 రూపాయలు, బి గ్రేడ్ వడ్లకు 2040 రూపాయల చొప్పున ప్రభు త్వం గిట్టుబాటు ధర కల్పించిందని ఎమ్మెల్యే తెలిపారు. ఈ కార్యక్రమంలో తాహసిల్దార్ లక్ష్మణ్, పిఎసిఎస్ చైర్మన్ రాజు యాదవ్, టిఆర్ఎస్ పార్టీ మండల ప్రధాన కార్యదర్శి సుంకె రమేష్, టిఆర్ఎస్ పార్టీ రేగోడ్ గ్రామ అధ్యక్షులు రాచోటి సుభాష్, సర్పంచ్‌లు నర్సింలు, రవీందర్, సిద్దారెడ్డి, విజయలక్ష్మి, గురునాథ్‌రెడ్డి, అనిత, మానెప్ప, సుమంత వినోద్‌కుమార్, ఎంపీటీసీ నర్సింలు, పిఎసిఎస్ సీఈఓ ఆఫీజ్, మాజీ కో-ఆప్షన్ మెంబర్ మోతీజ్, మాజీ సర్పంచ్ గోపాలకృష్ణ యాదవ్, పిఎసిఎస్ డైరెక్టర్ సంగయ్య, రాములు, నాయకులు, కృష్ణమూర్తి యాదవ్, భూమిరెడ్డి, మర్పల్లి వీరారెడ్డి పాల్గొన్నారు.

ధాన్యం కొనుగోలు కేంద్రాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే చంటి క్రాంతి కిరణ్

వివాహితను దూషించిన వ్యక్తిపై ఫిర్యాదు

కంది, నవంబరు 8, ప్రభాతవార్త: పొలంలో ట్రాక్టర్‌తో పనులు చేసేందుకు వచ్చిన వ్యక్తి భూమి యజమానిపై అసభ్యకరంగా మాట్లాడటంతో పాటు వ్యక్తిపై దాడి చేసిన వ్యక్తిపై కేసు నమోదు చేసినట్లు ఇంద్రకరణ్ ఎస్ఐ పేర్కొన్నారు. ఎస్ఐ కథనం ప్రకారం... మండలంలోని కలివేముల గ్రామానికి చెందిన సాదు లావణ్య (26)కు చెందిన వ్యవసాయ భూమిలో ట్రాక్టర్‌తో దున్నే పనిచేసేందుకు మల్లయ్య(40)ని పిలిపించుకున్నారు. భూమిలో దున్నే పనులు పూర్తిచేసిన మల్లయ్య లావణ్యతో అసభ్యకరంగా మాట్లాడాడన్నారు. విషయాన్ని లావణ్య భర్త రాంచందర్ దృష్టికి తీసుకుపోగా మల్లయ్యను ప్రశ్నించేందుకు వెళ్లిన రాంచందర్‌పై సైతం మల్లయ్య దాడిచేశాడని, లావణ్య ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యప్తు చేస్తున్నట్లు ఎసై వివరించారు.

అనారోగ్యంతో బాధపడుతున్న వ్యక్తిని ఆసుపత్రికి తరలించిన బిజెపి నేత

జిన్నారం, నవంబరు 8, ప్రభాతవార్త: బొల్లారం మున్సిపల్ పరిధిలోని పోచమ్మ బస్తీలో అనాథ, నిస్సాహాయకుడు అనారోగ్యంతో అవస్థలు పడుతున్న ధర్మేందర్ పాండేను భారతీయ జనతా పార్టీ నాయకులు కేజేఆర్ ఆనంద్ కృష్ణారెడ్డి తన స్వంత కారులో చికిత్స కోసం ఆస్పత్రికి తరలించి మానవత్వాన్ని చాటుకున్నారు. పక్క రాష్ట్రం నుంచి జీవనోపాధికి వచ్చిన కుటుంబ సభ్యులు ఎవరూ లేని ధర్మేందర్ రోడ్డుపై అవస్థలు పడటాన్ని గమనించిన ఆనంద్ కృష్ణారెడ్డి బాధితుడి వివరాలు తెలుసుకుని చికిత్స కోసం ఆస్పత్రికి తరలించారు. నిస్సహాయకులకు అందించే సేవతో కలిగే ఆనందం అంతా ఇంతకాదని ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు. పేదలను ఆదుకునేందుకు రౌండ్ ద క్లాక్‌గా సేవలందిస్తానని ఆనంద్ కృష్ణారెడ్డి పేర్కొన్నారు.

బస్సు నడపాలంటూ గ్రామస్థుల వినతి

గుమ్మడిదల, నవంబర్ 8, ప్రభాతవార్త: మండలంలోని నల్లవల్లి గ్రామంలో చుట్టుపక్కల గ్రామ ప్రజలు బస్సు గురించి ఎన్నో అవస్థలు చెందుతున్నారని చెప్పి నల్లవల్లి ఎంపిటీసీ కొత్తపల్లి ప్రభాకర్‌రెడ్డి బస్సు గురించి ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లడం జరిగింది. నర్సాపూర్ డిపో వాళ్ళతో మాట్లాడి వారికి తమ వినతిప్రతాన్ని అందజేయడం జరిగింది. వినతిపత్రాన్ని నర్సాపూర్ డిపో ఇన్చార్జి కు నల్లవల్లి గ్రామ సర్పంచ్ దోమడుగు శంకర్, మాజీ సర్పంచ్ శ్రీనివాస్ ముదిరాజ్, వార్డు సభ్యులు శంకర్ యాదవ్, శివకుమార్ కలిసి ఈ యొక్క వినతిపత్రాన్ని అందజేశారు. నర్సాపూర్ డిపో ఇంఛార్జ్ సానుకూలంగా స్పందించి అతి తొందరలో నల్లవల్లి గ్రామానికి బస్సు వచ్చే విధంగా ప్రయత్నాలు చేస్తానని తెలియజేశారు.

చేప పిల్లలను విడుదల చేసిన ఎమ్మెల్యే

అమీన్‌పూర్, నవంబర్ 8, ప్రభాతవార్త: అమీన్‌పూర్ మున్సిపల్ పరిధిలోని పెద్ద చెరువు,బంధంకొమ్ము చెరువులలో మంగళవారం ఎమ్మెల్యే గూడెం మహిపాల్‌రెడ్డి, మున్సిపల్ చైర్మన్ తుమ్మల పాండురంగారెడ్డితో కలిసి 3లక్షల 52వేల చేప పిల్లలను విడుదల చేశారు. ఈ సందర్భంగా ఆయన ఎమ్మెల్యే మహిపాల్‌రెడ్డి మాట్లాడుతూ పటాన్‌చెరు నియోజకవర్గ పరిధిలోని ప్రధాన చెరువుల్లో చేప పిల్లలను విడుదల చేయడమే కాకుండా మత్స్యకారుల ఆర్థిక అభ్యున్నతి కోసం ముఖ్యమంత్రి కేసీఆర్ ఉచితంగా చేప పిల్లలను అందిస్తున్నారన్నారు. ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని ఆయన విజ్ఞప్తి చేశారు. కార్యక్రమంలో మున్సిపల్ వైస్ చైర్మన్ నరసింహగౌడ్, టిఆర్ఎస్ పార్టీ అధ్యక్షులు బాల్‌రెడ్డి, కౌన్సిలర్ కృష్ణ, కల్పన ఉపేందర్‌రెడ్డి, బోయిని బాలమణి బాలరాజ్, బిజిలి రాజు, నవనిత జగదీష్, చంద్రకళ గోపాల్, కో ఆప్షన్ సభ్యులు రాములు, టిఆర్ఎస్ పార్టీ నాయకులు మహిపాల్‌రెడ్డి, ఆలయ కమిటి సభ్య

బీసీలకు రిజర్వేషన్లు పెంచాలి
- నాగుల శ్రీనివాస్ యాదవ్

కంటోన్మెంట్, నవంబర్ 8, ప్రభాతవార్త : ఉన్నత కులాలు ఈడబ్ల్యుఎస్ పేరుతో 10 శాతం రిజర్వేషన్లు కేటాయించడం ఎసరైందికాదని హైకోర్టు న్యాయ వాది, లాయర్స్ ఫోరమ్ సోషల్ జస్టిస్ నాగుల శ్రీ నివాస్ యాదవ్, సామాజిక ఉద్యమ నేత వి.జి. ఆర్. నారగోని, ముదిరాజ్ సంఘం రాష్ట్ర నాయ కులు పిట్ల నాగేశ్ ముదిరాజ్, ఎం. జగన్ మోహ న్ ముదిరాజ్, తెలిపారు. మంగళవారం సికింద్రా బాద్‌లో ఏర్పాటు చేసిన బిసీ కులాల సమావేశం లో వారు మాట్లాడుతూ రాజ్యాంగ ప్రకారం ఈడ బ్ల్యుఎస్ వారికి ప్రస్తావన లేవన్నారు. కేవలం సామాజిక, విద్యా వెనుక బడిన వారికి రిజర్వేష న్లు కల్పించాలని రాజ్యాంగంలో పొందుపర్చిందన్నారు. జనాభాలో 50 శాతం కలిగి ఉన్న బిసీలకు 44 శాతం రిజర్వేషన్లు ఇవ్వాలని డిమాండ్ చేశారు. బిసీలకు రావాల్సిన రిజర్వేషన్లను జనాభా ప్రాతిపదికన అందించాలని న్యాయ స్థానం గుర్తించాలన్నారు. 10 శాతం జనాభాల లేని వారికి రిజర్వేషన్ కల్పించడం విచారకరమన్నారు. అన్ని వర్గాలకు రిజర్వేషన్ కల్పించాలని పార్లమెంట్‌లో బిల్లు ప్రవేశపెట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వివిధ కులాల బిసీ సంఘాల నేతలు రవి ముదిరాజ్, బి.కిషన్ యాదవ్, డి.సంపత్ కకుమార్ గౌడ్, అజిత్ నేత, సత్యనారాయణ చారి, బాల లింగం ముదిరాజ్ తదితరులు పాల్గొన్నారు.

12న గీతాంజలి దేవశాల రజతోత్సవ వేడుకలు

హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త : గీతాంజలి దేవశాల రజతోత్సవ వేడుకలను ఈనెల 12న సికింద్రాబాద్ బాలంరాయిలోని పాఠ శాల అవర ణలో నిర్వహిస్తున్నట్లు ప్రిన్సిపల్ మాధవిచంద్ర తెలిపారు. ఈమేరకు మంగళవారం సోమాజిగూ డ ప్రెస్‌క్లబ్‌లో ఏర్పాటు చేసిన విలే కరుల సమావేశంలో వైస్ ప్రిన్సిపల్ అంజనా మూర్తి, హెడ్ మిస్ట్రెస్ శాలిని సింగ్‌తో కలిసి వివరాలు వెల్లడించారు. 1997నుంచి విద్యార్థు లకు విద్యా బోధన చేస్తూ ఎడూకేషన్ వరల్డ్, సిఫోర్ సర్వే వంటి సంస్థల ద్వారా ఉత్తమ పాఠశాల అవార్డులు అందుకున్నామని తెలిపారు. ఈవేడుకల సందర్భం గా వివిధ సంస్కృతిక కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని ..పూర్వవిద్యార్థులకు సన్మాన కార్యక్రమం ఉంటుందన్నారు. దీనికి ముఖ్యఅతిథిగా మంత్రి మల్లారెడ్డి హాజరుకానున్నట్లు పేర్కొన్నారు.

స్వయం ఉపాధికోసం అధునాతన సాఫ్ట్‌వేర్ సిస్టం

హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త : ప్రభుత్వ ఉద్యోగాలకు ఎదురుచూడకుండా స్వయం ఉపాధిని ఎంచుకుని వ్యాపారాలు చేసుకోవాలని ఆశించేవారికోసం మార్గ్ ఈఆర్‌పి సంస్థ నైన్‌ప్లస్ ఇన్‌వెంటరీ అండ్ అకౌంటింగ్ సాఫ్ట్‌వేర్‌ను అందుబాటులోకి తెచ్చింది. దీంతో వ్యాపార నిర్వాహణకోసం ఈఅకౌంటింగ్, బిల్లింగ్, జీఎస్టీఫైల్, ఈఇన్‌వాయిస్ జనరేట్ చేసుకోవచ్చని తెలిపింది. ఈమేరకు మంగళవారం నగరంలోని హోటల్‌అబోడ్‌లో నిర్వహించిన సమావేశంలో ఔత్సాహిక వ్యాపార వేత్తలకు అవగాహన సదస్సు నిర్వహించింది. ఈసందర్భంగా సంస్థ వ్యవస్థాపకులు ఠాగూర్ అనూప్‌సింగ్, ఎండి మహేందర్‌సింగ్‌లు మాట్లాడుతూ తాము రూపొందించిన ఈసాఫ్ట్‌వేర్ మామూలు ట్యాబ్‌లో సైతం వినియోగించుకునేలా ఉంటుందన్నారు. దేశవ్యాప్తంగా తమకు 10లక్షలమందికి పైగా తమ సాఫ్ట్‌వేర్‌ను వినియోగిస్తున్నారని తెలిపారు. అన్నిరంగాలతోపాటు వ్యాపారరంగంలోనూ, డిజిటల్ టెక్నాలజీని అందిపుచ్చుకునేలా మార్పులు చేసుకునే వెసులుబాటు సౌకర్యం ఇందులో ఉందన్నారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యక్షులు రాహుల్ అగర్వాల్, రాజీవ్ రాయ్, రీజినల్ మేనేజర్లు మనోజ్‌కుమార్ ముదిరాజ్, మహ్మద్ యాసిన్, భాస్కర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

27, 28, 29 తేదీలలో ఎఐటియుసి రాష్ట్ర 3వ మహాసభలు

సైఫాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త : శ్రామికవర్గం ఎదుర్కొంటున్న వివిధ సమస్యలపై అలుపెరగని పోరాటాలు చేస్తున్న ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఎఐటియుసి) తెలంగాణ రాష్ట్ర మూడవ మహాసభలు ఈ నెల 27, 28, 29 తేదీలలో యాదగిరిగుట్టలో జరుగుతాయని ఎఐటి యుసి ప్రకటించింది. ఈ మేరకు సత్యనారాయణరెడ్డి భవన్‌లో ఎఐటియుసి రాష్ట్ర అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎస్.బాల్‌రాజ్, వి.ఎస్.బోస్, రాష్ట్ర కార్యనిర్వాహక అధ్యక్షుడు ఎం.డి.యూసఫ్ అవిష్కరించి మాట్లాడారు. 27వ తేదీన వేలాది మంది కార్మికులతో భారీ బహిరంగ సభ జరుగు తుందని, ఈ సభలో ముఖ్యఅతిథిగా ఎఐటియుసి జాతీయ ప్రధాన కార్యదర్శి అమర్‌జిత్‌కౌర్ పాల్గొని ప్రసంగిస్తారని చెప్పారు. 28, 29 తేదీలలో ప్రతినిదుల సభలు జరుగుతాయని, రాష్ట్రం నలుమూలల నుంచి వందలాది మంది ప్రతినిధులు హాజరై వివిధ అంశాలపై చర్చించి భవిష్యత్తు ప్రణాళికను రూపొందించడం జరుగుతుందన్నారు. ఈ కార్యక్రమంలో ఎఐటియుసి జాతీయ కౌన్సిల్ సభ్యుడు ఉజ్జిని రత్నాకర్‌రావు, ఉపాధ్యక్షుడు బి.చంద్రయ్య, కోశాధికారి ప్రేమ్‌పావని, కార్యదర్శులు నందూరి కరుణకుమారి, బి.వెంకటేశం, ఎం.నర్సింహా తదితరులు పాల్గొన్నారు.

మనసులను హత్తుకునేలా విద్యార్థుల ప్రదర్శనలు

హైదరాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త : స్వాతంత్ర్యం, స్వేచ్ఛను పొందిన ఘడియలను గుర్తుచేసుకుం టూ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు మన సులను హత్తుకునేలా చేశాయి. చిన్నారులు రెండు వందల సంవత్సరాలు మన దేశాన్ని పాలించిన ఇంగ్లీష్ వారి నుంచి పొందిన స్వేచ్ఛను చూపిస్తూ చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈమేరకు మంగళవారం దక్రీక్ ప్లానెట్ సీడ్స్ పాఠ శాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని పిజె ఆర్ మైదానంలో నిర్వహించారు. ఈకార్యక్రమా నికి ముఖ్యఅతిథిగా భారతీయం గొట్టిపాటి సత్య వాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించా రు. ఈ సందర్భంగా విద్యార్థులు కార్గిల్ యుద్ధ విజయం, రక్షణదళాల గూర్చి, అను ఆయుధ ఆవిష్కరణను సాధించేందుకు చేసిన కృషిని ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ప్రీ తిరెడ్డి వార్షికోత్సవ నివేదికను సమర్పించారు. ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదం డ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వార్షికోవత్సవ వేడుకల్లో విద్యార్థుల ప్రదర్శన

తెలంగాణ రాష్ట్రమంతా సాంస్కృతిక, సాహితీ చైతన్యం కలిగి ఉంది
- జాతీయ కవి, సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ

చిక్కడపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త : తెలంగాణ రాష్ట్రమంతా సాంస్కృతిక, సాహితీ చైతన్యం కలిగి ఉందని జాతీయ కవి, సినీ గేయరచయిత డాక్టర్ సుద్దాల అశోక్‌తేజ అన్నారు. తెలంగాణ రాష్ట్ర భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో కళామ ధురిమ సంయుక్త ఆధ్వర్యంలో 'వందనం అభివం దనం..' పేరుతో సినీ సంగీత విభావరి, 'అమ్మా నన్ను అమ్మకే' పేరుతో ప్రత్యేక నాటక ప్రదర్శన అందరిని ఆలోచింపచేసింది. మంగళవారం రాత్రి చిక్కడపల్లి శ్రీ త్యాగరాయ గానసభలో జరిగిన ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథులుగా సుద్దాల అ శోక్‌తేజ, మాజీ కేంద్ర మంత్రతి సముద్రాల వేణు గోపాలచారి, తెలంగాణ భాషా సాంస్కృతిక శాఖ డైరెక్టర్ డాక్టర్ మామిడి హరికృష్ణ హాజరై అద్భుతంగా నాటకాన్ని ప్రదర్శించిన కళాకారులను సత్కరిం చి అభినందించారు. కార్యక్రమంలో ప్రజాభారతి సాహితీ సంస్థ అధ్యక్షుడు టి.ఉప్పలయ్య, ప్రజయ్ రాజ్, ఉత్తమ గ్రామీణ విలేకరి అవార్డుగ్రహీత ఎస్ఎస్.చారి పాల్గొనగా నిర్వాహకుడు బిక్షపతి స్వాగ తం పలికారు. కళామాధురి గ్రామీణ ప్రాంతం నుంచి నగరం వేదికపై ప్రదర్శన ఇవ్వటం ముదావహం అని అన్నారు. డ్రైవర్ స్థితి నుంచి ఒక కళాసంస్థ స్థాపించి గాయని స్థాయికి ఎదిగిన బిక్షపతి వ్యక్తిత్వం ఎంతో గొప్పదన్నారు. కార్యక్రమానికి వ్యాఖ్యాతగా వ్యాఖ్యానబ్రహ్మ పిఎంకె.గాంధీ వ్యవహరించారు.

కార్యక్రమంలో పాల్గొన్న సుద్దాల అశోక్‌తేజ, మామిడి హరికృష్ణ తదితరులు

వికలాంగులకు రూ.10వేలు ఫించన్ ఇవ్వాలి

హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త : వికలాంగులకు రూ.10వేలు ఫించన్ ఇవ్వాలని అఖిలభారత వికలాంగుల హక్కుల వేదిక జాతీయ అధ్యక్షుడు కొల్లి నాగేశ్వరరావు డిమాండ్ చేశారు. మంగళవారం అం బర్‌పేటలోని మున్సిపల్ గ్రౌండ్‌లో సంఘం అంబర్‌పేట నియోజకవర్గం స్థాయి సమావేశం జరిగింది. ఈ సమా వేశంలో కొల్లి నాగేశ్వరరావు మాట్లాడారు. ప్రస్తుతం ఉన్న ఫించన్ రూ.3016 నుంచి రూ.10వేలు పెంచాల ని, వికలాంగుల పరిస్థితి దారుణంగా ఉన్నాయని, అధిక ధరలు పెరుగుదల వలన్ల నిత్యావసర వస్తూవుల ధరలు కూడా పెరిగాయని ఆందోళన వ్యక్తం చేశారు. వెంటనే ప్రభుత్వం ఫించన్‌ను రూ.10వేలు చేయాల న్నారు. అర్హులైన వికలాంగులందరికి డబుల్‌బెడ్‌రూమ్ ఇళ్ళను కేటాయించాలని, ప్రతి వికలాంగుడికి స్వయం ఉపాధి కింద రూ.5లక్షల రుణాన్ని మంజూరు చేయాలని, వికలాంగుల బ్యాక్‌లాగ్ ఉద్యోగా లను భర్తీ చేయాలని, వికలాంగుల సమస్యల పరిష్కారం కోసం ఛలో కలెక్టరేట్ నిర్వహించాలని సమావేశం నిర్ణయించింది. ఈ సమావేశంలో 5గురు సభ్యులతో అంబర్‌పేట నియోజకవర్గం కమిటీని నియమించారు. ఈ కార్యక్రమంలో వేదిక జిల్లా నాయకులు గోవింద్‌రాజ్, బిక్షపతి, సరిత, శ్రావణ్, శంకర్, జ్యోతి, క్రాంతి, పద్మ, బాలకృష్ణ, రాము తదితరులు పాల్గొన్నారు.

ప్రసంగిస్తున్న కొల్లి నాగేశ్వరరావు

సిఎం రిలీఫ్ ఫండ్ పేదలకు ఎంతో మేలు
- మంత్రి తలసాని

కంటోన్మెంట్, నవంబర్ 8, ప్రభాతవార్త : మెరుగైన వైద్య సేవలను కార్పొరేట్ ఆసుపత్రులలో ఉచి తంగా చేయించు కు నేందుకు ముఖ్య మం త్రి సహాయ నిధి ఎం తో ఉపయోగపడు తుందని రాష్ట్ర పశు సంవర్ధక, పాడి పరి శ్రమలు, సినిమాటో గ్రాఫీ శాఖల మంత్రి తలసాని శ్రీనివాస్ యాదవ్ తెలిపారు. మంగళవారం మారేడ్‌పల్లిలోని తలసాని నివాసంలో 40 మంది లబ్ధిదారులకు ముఖ్య మంత్రి సహాయ నిధి నుంచి మంజూరైన చెక్కులను మంత్రి తలసాని చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఆర్థిక ఇబ్బందుల కారణంతో సరైన వైద్యం పొందలేక పోతున్న నిరుపేదలకు ముఖ్య మంత్రి సహాయ నిధి ఎంతో ఆపద్భాంధవుడిగా ఉపయోగపడుతుందన్నారు. ఈ కార్యక్రమంలో సనత్ నగర్ నియోజకవర్గానికి చెందిన కార్పొరేటర్లు కె. హేమలత, కొలను లక్ష్మి, మహేశ్వరీ, మాజీ కార్పొరేటర్లు ఆకుల రూప హరిక్రిష్ణ, అత్తెల్లి అరుణ శ్రీనివాస్ గౌడ్ శేషుకుమారి తదితరులు పాల్గొన్నారు.

చెక్కు అంజేస్తున్న మంత్రి తలసాని

'ఇట్‌క్లా' రజతోత్సవ అవార్డుల ప్రదానం

చిక్కడపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త : సమీకృత అంతర్జాతీయ తెలుగు సాంస్కృతిక,సారస్వత సంఘం(ఇట్‌క్లా) ఆధ్వర్యంలో 'ఇట్‌క్లా' రజతోత్సవ అవార్డులను ప్రదానం చేయబోతున్నట్లు వ్యవస్థాపక అధ్యక్షుడు, సం స్కృతిరత్న డాక్టర్ కె.ధర్మారావు, ఎ.విజయ్‌కుమార్ వివరించారు. 10న బొగ్గులకుంటలోని తెలంగాణ సారస్వత పరిషత్ ఆవరణలో సాయంత్రం జరిగే ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హర్యానా గవర్నర్ బండారు దత్తాత్రేయ హాజరై జీవన సాఫల్య పురస్కారాలను అన్నమయ్య పద కోకిల, పద్మశ్రీ డాక్టర్ శోభారాజు, సుప్రసిద్ధ గేయకవి డాక్టర్ ఎం.కె. రాము, అంతర్జాతీయ నృత్యకళాకారిణి డాక్టర్ రాజేశ్వరి సాయినాథ్, హస్తకళా శిరోమణి డాక్టర్ పివిఎన్.కమలప్రసాద్‌రావు, జాతీయ కార్మికసేవా శిరోమణి డాక్టర్ చోడవరపు శంకరరావు, గాంధేయవాది డోగిపర్తి శంకరరావులకు అందజేయనున్నట్లు పేర్కొన్నారు. పద్మశ్రీ అవార్డుగ్రహీత డాక్టర్ కొలకలూరి ఇనాక్ అధ్యక్షతన జరిగే ఈ కార్యక్ర మంలో నృత్యచూడామణి డాక్టర్ ఆనందా శంకర్ జయంత్, దూదర్శన్ కార్యనిర్వహణాధికారి కామేశ్వరి, అలయ్-బలాయ్ చైర్‌పర్సన్ బండారు విజయలక్ష్మి, ప్రముఖ పారిశ్రామికవేత్త బండారుసుబ్బారావు, పూర్వ దక్షిణమధ్యరైల్వే జీఎం సి.రామకృష్ణ, సినీ దర్శకులఉ రేలంగి నరసింహా రావు, క్రీడారత్న పివిఎస్.ప్రసాద్‌రావు తదితరులు పాల్గొంటారన్నారు. ఇదే కార్యక్రమంలో గీతామూర్తి, డాక్టర్ పి.విజయకుమార్, పాత్రికేయులు డాక్టర్ మహ్మద్ రఫీ, కళారత్న విఎస్.రాజ్యలక్ష్మి, వ్యాఖ్యానవాచస్పతి డాక్టర్ లంక లక్ష్మినారాయణ, కళారత్న ఎ.మల్లికార్జునరావు, ప్రముఖ గాయనీ ఆమని, అపర ఘంటసాల డిఎ.మిత్ర, వి.వి.సత్యప్రసాద్‌లకు అందించబోతున్నట్లు పేర్కొన్నారు.

బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కు సుందరీకరణ పనులకు శంకుస్థాపన

చిక్కడపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త : బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో పలు అభివృద్ధి కార్యక్రమాలను ముషీరాబాద్ ఎమ్మెల్యే ముఠాగోపాల్, రామ్‌నగర్ కార్పొరేటర్ రవిచారి ప్రారంభిస్తారని వాకర్స్ క్లబ్ ఆఫ్ హైదరాబాద్ సెంట్రల్ అధ్యక్ష, ప్రధాన కార్యదర్శులు ఎన్.పాండయ్య, ఆర్.సంతోష్‌గౌడ్, కోశాధికారి రమేశ్‌రెడ్డి, ఉపాధ్యక్షుడు ఎంఎన్.రావు వివరించారు. బుధవారం ఉదయం పార్కులో వాకింగ్ ట్రాక్ మరమ్మత్తు, ట్రాక్ అభివృద్ధి, పార్క్ లాన్ సుందరీకరణ పనులను ప్రారంభిస్తారని, వాకర్స్ సభ్యులు, వాకర్లు పెద్దసంఖ్యలో ఈ కార్యక్రమంలో పాల్గొనాలని కోరారు.

మృతి చెందిన 5గురు విద్యార్థుల కుటుంబాలను ఆదుకోవాలి
కార్పొరేటర్ లావణ్యశ్రీనివాస్‌గౌడ్ మంత్రి కెటిఆర్‌కు విజ్ఞప్తి

హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త : ఇటీవల అంబర్‌పేట నియోజక వర్గంలోని గోల్నాక డి విజన్‌కు చెందిన అమా యకులైన 5గురు వి ద్యార్థులు, ఒక ఉపా ధ్యాయుడు చెరువు లోపడి మృతిచెందారని వారి కుటుంబాలను ప్ర భుత్వం అదుకోవా లని గోల్నాక డివిజన్ కా ర్పొరేటర్ దూసరి లావ ణ్యశ్రీనివాస్‌గౌడ్ ప్రభుత్వానికి విజ్ఞప్తి చేశారు. ఈ మేరకు మంగళవారం ఆమె రాష్ట్ర మున్సిపల్ శాఖ మంత్రి కెటిఆర్‌కు వినతిపత్రాన్ని సమర్పిం చింది. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ డివిజన్‌లో ఉన్న మూడు ఎకరా ల భూమిలో పార్కు ఏర్పాటు చేసి ఆ పార్కుకు సిఎం కల్వకుంట్ల చంద్రశేఖ ర్‌రావు పేరు పెట్టాలని, డివిజన్ అభివృద్ధికి ప్రత్యేకంగా నిధులు కేటాయిం చాలని కోరారు. ఇటీవల మునుగోడులో జరిగిన ఎన్నికల సందర్భంగా కెటి ఆర్ మునుగోడును దత్తత తీసుకుని టిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి విజయం కోసం విశేషంగా కృషి చేసినందుకు ఆమె కెటిఆర్‌కు శుభాకాంక్షలు తెలిపారు.

వినతి పత్రాన్ని సమర్పిస్తున్న లావణ్యశ్రీనివాస్‌గౌడ్

ఉత్తమ నారాయణ సేవ పురస్కార ప్రదానం

చిక్కడపల్లి నవంబరు 8, ప్రభాతవార్త : పేదలకు అన్నదానాలు, క్యాన్సర్ రోగుల కు ఆహారాన్ని అందిం చడం ఇతర సేవాకార్యక్ర మాలు నిర్వహించినందు కు గాను బర్కత్‌పుర వాక ర్స్ ఫ్రెండ్స్‌క్లబ్‌కు మంగళ వారం బాగ్‌లింగంపల్లి సుందరయ్య పార్కులో అవార్డులను అందించే కా ర్యక్రమం జరిగింది. ఈ పురస్కారాన్ని క్లబ్ అధ్యక్షుడు బిఎస్.శ్రీనివాస్, మురళీకృష్ణ, ఆర్. మురళీకృష్ణ, నారాయణమూర్తి, రవికుమార్, చందు, మూర్తి, రమేశ్, రత్నాకర్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు. కాగా నాలుగు సంవత్సరాల కాలంలో చేసిన సేవలకు ఈ పురరాన్ని అందించడం జరిగిందని కాబోయే ఆర్‌సి ఎస్.మురళీకృష్ణ వివరించారు. కాగా ఇటీవల హైదరాబాద్ నగరంలో జరిగిన వాకర్స్ ఇంటర్నేషనల్ కాన్ఫరెన్స్‌లో ప్రెసిడెంట్ ఎంబి.సుబ్బారెడ్డి, గవర్నర్ ఎస్ఎస్‌కె.ప్రసాద్, గోపాల్‌రెడ్డి, కాబోయే ఆర్‌సి ఎస్.మురళీకృష్ణ, దామోదర్‌రెడ్డి, రామానందం, వి.నాగభూషణం, కృష్ణకుమారి తదితరులు పాల్గొన్నారని ఎస్.మురళీకృష్ణ వివరించారు.

లక్ష దీపోత్సవం వేడుకల్లో పాల్గొన్న జంపనప్రతాప్

మౌలిక సదుపాయాలు కల్పించేందుకు ప్రాధాన్యత

అప్జల్‌గంజ్, నవంబర్ 8, ప్రభాతవార్త : ప్రజలకు మౌలిక సదుపాయాలు కల్పిం చేందుకు ప్రభుత్వం అధిక ప్రాధాన్యత ఇస్తుందని జాం బాగ్ డివిజన్ టిఆర్ఎస్ అ ధ్యక్షులు మీసాలక్రాంతి అ న్నారు. హిందీనగర్ జల మండలి అధికారులతో కలిసి డివిజన్‌లో పాదయాత్ర చేశా రు. జాంబాగ్ డివిజన్ 5-3బ్లాక్‌పరిధిలో డ్రైనేజీ, మంచినీటి సరఫరాలో సమస్యలను స్థానిక ప్రజలు క్రాంతి దృష్టికి తీసుకురాగా, వెంటనే హిందీనగర్ జలమండలిమేనేజర్ శేఖర్ తో కలిసి పాదయాత్రచేసి సమస్యలను అడిగితెలుసుకున్నారు. ఈ కార్యక్ర మంలో పార్టీ నాయకులు సాయిబాబా, ప్రశాంత్, నర్సింగ్, రాఘవ, అహ్మ ద్‌పాషా, ఖలీల్ తదితరులు పాల్గొన్నారు.

సమస్యలు తెలుసుకుంటున్న మీసాలక్రాంతి

సిసి కెమెరాలను ప్రారంభిస్తున్న కాలేరు వెంకటేష్

సిసి కెమెరాలను ప్రారంభించిన ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్

హైదరాబాద్, నవంబరు 8, ప్రభాతవార్త : నల్లకుంట డివిజన్‌లో నూతనంగా ఏర్పాటు చేసిన సిసి కెమోరాలను మంగళవారం ఎమ్మెల్యే కాలేరు వెంకటేష్ ప్రారంభించారు. అనంతరం స్థానికం గా నెలకొన్న సమస్యలను తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సిసి కెమోరాలు ఏర్పాటు చేసుకున్న నల్లకుంటవాసు లను అభినందించారు. సిసి కెమోరాల ఏర్పా టుతో నేరాలు తగ్గుముఖం పడుతున్నా యని అన్నారు. ప్రతి కాలనీ, వీధిలో సిసి కెమోరాలు అమర్చుకోవడానికి స్థానికులు ముందుకు రావాల ని పిలుపు నిచ్చారు. ఈ కార్యక్రమంలో టిఆర్ఎ స్ సీనియర్ నాయకుడు బుచ్చిరెడ్డి పాల్గొన్నారు.

ఆర్టీసీ క్రాస్‌రోడ్స్‌లో కార్తీక మాసోత్సవ పూజలు

చిక్కడపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త : పవిత్రమైన కార్తీకమాసోత్సవాన్ని పురస్కరించుకుని ఆర్టీసిక్రా స్‌రోడ్స్‌లోని శ్రీలక్ష్మీగణపతి దేవాలయంలో గాంధీనగర్ కార్పొరేటర్ ఎ.పావనీ వినయ్‌కు మార్ దంపతులు ప్రత్యేక పూజలు నిర్వహిం చారు. ఈ కార్యక్రమంలో ఆలయం పునర్ని ర్మాణ కమిటీ చైర్మన్ ముచ్చకుర్తిప్రభాకర్, ఈవో లక్ష్మారెడ్డి, లక్ష్మి, రాజన్, రాజు, వేదపండితులు కాశీనాథ్‌శర్మ తదితరులు పాల్గొన్నారు.

రిలయెన్స్ అధినేత అంబాని దిష్టిబొమ్మ దహనం

చిక్కడపల్లి : క్షౌరవృతిలోకి రిలయెన్స్ సంస్థ రావ ద్దు, వచ్చినచో ఆ సంస్థలు తీవ్రమైన పరిణామా లు ఎదుర్కోవలసి వస్తుందని హెచ్చరిస్తూ నా యీబ్రాహ్మణ సంఘం ముషీరాబాద్ జోన్ కమి టీ ఆధ్వర్యంలో రిలయెన్స్ సంస్థల అధినేత అం బాని దిష్టిబొమ్మ దగ్ధం చేసే కార్యక్రమం మం గళవారం ఆర్టీసిక్రాస్‌రోడ్స్‌లో జరిగింది. సంఘం అధ్యక్షుడు శ్రీనివాస్, కార్యదర్శి ఎం.శ్రీనివాస్, నవీన్, జైహింద్, మురళీ, రాకేశ్ పాల్గొన్నారు.

మతిస్థిమితం లేని వ్యక్తి అదృశ్యం

తార్నాక, నవంబర్ 8, ప్రభాతవార్త : మతి స్థిమితం లేని ఓ వ్యక్తి అదృ శ్యమైన సంఘటన లాలాగూడ పోలీస్ స్టేషన్ పరిధిలో జరి గింది. పోలీసుల కథ నం ప్రకారం. లాలా పేట్‌లో నివాస ముండే నేతికార్ శివాజీ(55) ఆయన సోదరుడితో కలిసి నివాసముంటున్నాడు. కాగా ఇతనికి గత కొంత కాలంగా మతిస్థిమితం సరిగా లేదు. ఇంటి నుం చి బయటకు వెళ్లిన శివాజీ తిరిగి ఇంటికి చేరు కొనలేదు. దీంతో వారి కుటుంబ సభ్యులు వారి బందువుల ఇళ్లలో వెతికినా ఫలితం లేకపోవడం తో ఆయన కుటుంబ సభ్యులు పోలీసులకు ఫి ర్యాదు చేశారు. దీంతో పోలీసులు కేసు నమోదు చేసుకొని ఆయన ఆచూకి కోసం గాలిస్తున్నారు.

నేతికార్ శివాజీ (ఫైల్)

శ్రీవారి సన్నిధిలో లింగాకారంలో దీపారాధన

పూజలు నిర్వహిస్తున్న శ్రీనాథ్‌గౌడ్ దంపతులు

చిక్కడపల్లి, నవంబరు 8, ప్రభాతవార్త : కార్తీక పౌర్ణమి సందర్భంగా చిక్కడపల్లి శ్రీ వేంకటేశ్వ రస్వామి దేవాలయంలో కార్తీక పౌర్ణమి సంద ర్భంగా ప్రత్యేక పూజలు నిర్వహించారు. కార్యక్ర మం ఆలయం వ్యవస్థాపక వంశీయుడు కుమా రుడు జి.శ్రీనాథ్‌గౌడ్, అసిస్టెంట్ కమిషనర్ కె.రామాంజనేయులు తదితరులు పాల్గొన్నారు. అంతకుముందు స్వామివారి సన్నిధిలో లింగాకా రంలో ఏర్పాటు చేసిన దీపాలు వెలిగించారు.

కార్తీకమాస పూజలు

బేగంబజార్, నవంబర్ 8, ప్రభాతవార్త : కార్తీకమా సాన్ని పురస్కరించుకుని అంకుట్ పూజ కార్యక్ర మంలో బేగంబజార్ డివిజన్ బిజెపి కా ర్పొరేటర్ గొంటిశంకర్‌యాదవ్ పాల్గొన్ని ప్రత్యే కపూజలు చేశారు. ఈ సందర్భంగా శంకర్‌యాదవ్‌ను శాలు వకప్పి సన్మానించారు. ఈ కార్యక్ర మంలో పెద్ద ఎత్తున్న మహిళలు పాల్గొన్నారు.

పూజలో పాల్గొన్న కార్పొరేటర్ గొంటి శంకర్‌యాదవ్

ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలి
- జంపనప్రతాప్

కంటోన్మెంట్, నవంబర్ 8, ప్రభాతవార్త : ప్రజలు ఎల్లప్పుడు సుఖసంతోషాలతో జీవించాలని కంటోన్మెంట్ బోర్డు మాజీ ఉపాధ్యక్షుడు జంపనప్రతాప్ తెలిపారు. కార్మీక పవిత్ర మాసం ను పురస్కరిం చుకొని కంటోన్మెంట్ 1వ వార్డు బోయిన్‌పల్లిలోని శ్రీ బో లా శంకర్ ఆలయంలో నిర్వహించిన లక్ష దీపోత్స వ వేడుకల్లో జంపన పా ల్గొని ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో బిసీ సంక్షేమ సంఘం నేత టింకూ గౌడ్, ఆలయ ప్రతినిధులు ముఖేశ్ యాదవ్, వరప్ర సాద్, ఆలయ పూజారి రాధాకృ ష్ణమూర్తి శర్మ, ఆర్గనైజర్లు పరమేశ్, కిషన్, సాయి కిషన్, నర్సింగ్ రావ్, రాయల్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

కంటోన్మెంట్ మెంట్‌ను అభివృద్ధిపర్చడమే ధ్యేయం : రామక్రిష్ణ

కంటోన్మెంట్, నవంబర్ 8, ప్రభాతవార్త : కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంలోని వి విధ ప్రాంతాల అభి వృద్ధికి నిరంతరం కృషి చేస్తున్నామని సి విలి యన్ నామినేటె డ్ మెంబర్ జె.రామ క్రిష్ణ తెలిపారు. బస్తీ బాట కార్యక్రమాల్లో భాగంగా 7వ వార్డు లోని ఎ.స్.పి. కాలనీ లో లక్షలాది రూపా యల వ్యయతో ఏ ర్పాటు చేయనున్న అండర్ గ్రౌండ్ డ్రైనేజీ రోడ్డు నిర్మాణం పనులను ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆర్.కె. మాట్లాడుతూ కంటోన్మెంట్ బోర్డు ప్రాంతంపై తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం సవతి ప్రేమ చూపుతుందని అరోపించారు. కేంద్ర ప్రభుత్వ నిధులతోనే కంటోన్మెంట్ బోర్డు ప్రాంతాలు అభివృద్ధి జరుగుతున్నాయన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్.పి.అధ్యక్షులు లింగమూర్తి, ఉపాధ్యక్షులు ప్రభాకర్, ప్రధాన కార్యదర్శి శ్రీకాంత్, బిజెపి నాయకులు కె.బి.శంకర్‌రావ్ తదితరులు పాల్గొన్నారు.

నిరాహార దీక్షకు మద్దతు తెలిపిన ఉపసర్పంచ్

రిలే నిరాహార దీక్షలో పాల్గొన్న గ్రామస్తులు,ఉపసర్పంచ్

బషీరాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త:
తమ గ్రామాన్ని పంచాయతీగా ప్రకటించే వరకు రిలే నిరాహార దీక్షను విరమించేది లేదని మల్కాన్ గిరి గ్రామస్థులు, యువకులు అన్నారు. కాశింపూర్ అనుబంధ గ్రామం అయినా మల్కాన్ గిరి ఉపసర్పంచ్ నాగేష్ రిలే నిరాహార దీక్షకు మద్దత్తు తెలిపారు.ఈ సందర్భంగా గ్రామస్థులు మాట్లాడుతూ పాలకులు నిర్లక్ష్యం వహించటంతో తమ గ్రామం ఇంకా అభివృద్ధికి నోచుకోలేదన్నారు.ఇప్పటికైనా అధికారులు స్పందించి తమ గ్రామాన్ని పంచాయతీగ ప్రకటించాలని కోరుతున్నారు.

స్వర్గీయ బందెప్ప,నాన్యానాయక్‌ల సంస్మరణ సభ

-ముఖ్యఅతిథిగా హాజరై నివాళ్లులర్పించిన ఎమ్మెల్సీ నర్సిరెడ్డి

నివాళులు అర్పిస్తున్న ఎమ్మెల్సీ,టీఎస్‌యూటీఎఫ్ నాయకులు

దౌల్తాబాద్,నవంబర్ 8,ప్రభాతవార్త:
వికారాబాద్ జిల్లా దౌల్తాబాద్ మండల కేంద్రంలోని స్థానిక చెన్నకేశవ ఫంక్షన్ హాల్‌లో స్వర్గీయ ఉపాధ్యాయులు బందెప్ప,నాన్యానాయక్‌ల సంస్మరణ సభ మంగళవారంరోజు నిర్వహించారు.ఈ సంధర్భంగా ఎమ్మెల్సీ నర్సిరెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొని టీఎస్‌యూటీఎఫ్ రాష్ట్ర అధ్యక్ష,ప్రధాన కార్యదర్శులు జంగయ్య,చావ రవి,రాష్ట్ర నాయకులు, జిల్లా మండల నాయకులు,ప్రజా ప్రతినిధులు,ఉపాధ్యాయులతో కలిసి నివాళులు అర్పించారు.ఈ కార్యక్రమంలో ఎంపీపీ పటేల్‌విజయ్ కుమార్, జడ్పీటీసీ కోట్లమహిపాల్,ఎంఈఓ వెంకటయ్య,గ్రామ సర్పంచ్ శిరీష, పంచాయితీ కార్యదర్శి ఆనంద్,వివిధ మండలాల హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు,బందెప్ప,నాన్యానాయక్, కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.

చెరువులో చేపపిల్లలను వదిలిన ముదిరాజ్ సంఘం నాయకులు

బొంరాస్‌పేట్,నవంబర్8,ప్రభాతవార్త ః
బొంరాస్‌పేట్ మండలం వడిచర్ల గ్రామంలో ముదిరాజ్ సంఘం నాయకులు ప్రభుత్వం ఉచితంగా అందించిన చేపపిల్లలను పెద్దచెరువులో 30వేల చేపపిల్లలను వదలడం జరిగిందని సంఘం సభ్యులు అన్నారు.చేపపిల్లల పంపిణీ ద్వార చెరువులలో చేపలు పెరిగిన తర్వత వాటిని అమ్మడం ద్వార ముదిరాజ్‌లకు ఉపాధి లభిస్తుందన్నారు.కార్యక్రమంలో కృష్ణ,వెంకటేషం, బిచ్చన్న,రాములు,విష్ణు,జాను,శ్రీను,శివ,సంఘంనాయకులు పాల్గొన్నారు.

బాలుడి హంతకుడిని కఠినంగా శిక్షించాలి

కొడంగల్‌లో నిరసన తెలుపుతున్న ప్రజా సంఘాల నాయకులు

కొడంగల్ రూరల్, నవంబరు 8 (ప్రభాతవార్త)ః
బాలుడి హంతకుడిని కఠినంగా శిక్షించాలని అంబేద్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు డిమాండ్ చేశారు. గత నెల 29న కొడంగల్‌లో బాలుడు రజాఖాన్‌ను కిడ్నాప్ చేసి అతి కిరాతకంగా హత్య చేసిన నిందితుడు అజయ్‌కు ఉరి శిక్ష విధించాలని డిమాండ్ చేస్తూ మంగళవారం స్థానిక అంబేద్కర్ చౌరస్తాలో నిరసన తెలిపారు. మానవమృగంలా మారి బాలుడిని హత్య చేసిన నిందితుడికి శిక్ష విధించేంత వరకు ఊరుకునేది లేదని హెచ్చరించారు. రాష్ట్ర ప్రభుత్వం, పోలీసు ఉన్నతాధికారులు నిందితుడిని కఠినంగా శిక్షించి బాధిత కుటుంబానికి న్యాయం చేయాలన్నారు. నిరసనలో అంబేద్కర్, వివిధ ప్రజా సంఘాల నాయకులు యు.రమేశ్‌బాబు, కొత్తూర్ చంద్రయ్య, సూర్యనాయక్, మాసాని వెంకటయ్య, జగన్ మోహన్, కొత్తూర్ బాలు, కొత్తూర్ లక్ష్మయ్య, శకనప్ప, ఆశప్ప, వెంకటయ్య, ఏర్పుల మోహన్, జీ.రాములు, మైలారం శ్రీనివాస్, డి.యేసు, కే.బాల్‌రాజ్ తదితరులు పాల్గొన్నారు.

దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి

నివాళులర్పిస్తున్న ఎమ్మెల్సీ, ఎమ్మెల్యేలు

షాబాద్, నవంబర్ 8, ప్రభాతవార్త :
దివంగత నేత పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామని ఎమ్మెల్సీ పట్నం మహేందర్‌రెడ్డి, కొడంగల్ ఎమ్మెల్యే పట్నం నరేందర్‌రెడ్డి, జడ్పీచైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి తెలిపారు. సోమవారం షాబాద్ మండల కేంద్రంలో దివంగత నేత రాజేందర్‌రెడ్డి 67వ జయంతి వేడుకలు చేవెళ్ల ఎమ్మెల్యే కాలె యాద్య, మాజీ ఎమ్మెల్యే కె.ఎస్ రత్నం, జడ్పీటీసీ పట్నం అవినాష్‌రెడ్డి, ఎంపీపీ కోట్ల ప్రశాంతిమహేందర్‌రెడ్డిలతో కలిసి ఘనంగా నిర్వహించారు. రాజేందర్‌రెడ్డి విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. ఈసందర్భంగా వారు మాట్లాడుతూ.... పేదల పెన్నిది, బడుగు, బలహీన వర్గాల ఆశజ్యోతి పట్నం రాజేందర్‌రెడ్డి ఆశయ సాధనకు కృషి చేస్తామన్నారు. ఈకార్యక్రమంలో మొయినాబాద్ జడ్పీటీసీ కాలె శ్రీకాంత్, జిల్లా రైతు సమన్వయ సమితి సభ్యులు కొలన్ ప్రభాకర్‌రెడ్డి, పీఏసీఎస్‌చైర్మెన్ శేఖర్‌రెడ్డి, మండల యూత్ అధ్యక్షులు పీసరి సతీష్‌రెడ్డి, యూత్ ఉపాధ్యక్షులు షబ్బీర్ అలీ, కోఆప్షన్ సభ్యులు చాంద్‌పాషా, నాయకులు మహేందర్‌రెడ్డి, శ్రీనివాస్‌గౌడ్, రాజేందర్‌గౌడ్, నర్సింగ్‌రావు, నర్సింహ్మారెడ్డి, ఆయా గ్రామాల సర్పంచులు, ఎంపీటీసీలు తదితరులు ఉన్నారు.

చౌదరిగూడలో ఆటో చోరీ

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 8,(ప్రభాతవారత్త):
జిల్లెడు చౌదరిగూడ మండల కేంద్రంలో సోమవారం రాత్రి ఆటోను గుర్తు తెలియని వ్యక్తులు చోరికి పాల్పడ్డారు. గ్రామానికి చెందిన ఎండి అజ్మీరికి చెందిన ఎపి 22 డబ్లు 1540 నెంబర్ గల ఆటోను దొంగిలించినట్లు తెలిపారు. అజ్మీరి ఆటో దొంగిలించిన వ్యక్తులు షాద్‌నగర్‌కు చెందిన టాటా ఎసీ ఏపీ 24 టీవి 0393 నెంబర్ గల వాహనాన్ని అక్కడ వదిలేసి వెళ్లినట్లు తెలిపారు. టాటా ఏసీ వాహనాన్ని వదిలిలేసి తన ఆటోను దొంగిలించినట్లు పోలీసులకు ఇచ్చిన ఫిర్యాదులో పెర్కొన్నారు. ఈ మేరకు కేసు నమోదు చేసుకుని దర్యాప్తు జరుపుతున్నట్లు పోలీసులు తెలిపారు.

భక్తి, శ్రద్ధలతో కార్తీకపౌర్ణమి వేడుకలు

ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మండలంలో కార్తీకపౌర్ణమి వేడుకలు ఘనంగా జరిగాయి. మంగళవారం చంద్రగ్రహణం ఉండటంతో కొందరు సోమవారం నాడే కార్తీకపౌర్ణమిని జరుపుకున్నారు. ప్రజలు ఇళ్లలో శ్రీసత్యనారాయణస్వామి వత్రాలు, కేదారగౌరీ నోములను భక్తి, శ్రద్ధలతో నిర్వహించుకున్నారు. పలు శివాలయాల్లో ఉదయం సాయంత్రం భక్తులు కార్తీక దీపాలను వెలిగించారు. ఘట్‌కేసర్, పోచారం, సంస్కృతిటౌన్‌షిప్, చౌదరిగూడ, వెంకటా ద్రిటౌన్‌షిప్, ఎదులాబాద్, కొర్రెముల, ప్రతాపసింగారం, ఘణాపూర్, వెంకటాపూర్, మర్రిపల్లిగూడ, కొండాపూర్, ఎన్ఎఫ్‌సీనగర్, నారపల్లి, కాచవానిసింగారం, అన్నోజీగూడ, ,ఆర్‌జికెకాలనీ, యంనంపేట్, ఇస్మాయిల్‌ఖాన్‌గూడ, మక్తా తదితర గ్రామాల్లో కార్తీకపౌర్ణమి పర్వదినాన్ని భక్తి, శ్రద్ధలతో నిర్వహించారు. ఘట్‌కేసర్‌లో బంతి, చామంతి పూజలు, పూజాసామాగ్రీ, ప్రమిదల విక్రయాలు జోరుగా జరిగాయి. పోచారంలోని సర్వమంగళాదేవి సమేత స్ఫటిక లింగేశ్వరస్వామి ఆలయం, శివారెడ్డిగూడ శ్రీప్రసన్న వీరాంజనేయ మల్లికార్జునస్వామి, లింగాలకుంట శ్రీనాగలింగేశ్వరస్వామి, అన్నోజీగూడ శ్రీగాయత్రీదేవాలయం, యంనంపేట్ శ్రీరంగనాథ,

శివారెడ్డిగూడలో కార్తీక దీపాలు వెలిగిస్తున న్న భక్తులు

వెంకటేశ్వరస్వామి, వెంకటాపూర్ శ్రీబాలాజీ వెంకటేశ్వరస్వామి శివాలయం, ఎదులాబాద్‌లోని భ్రమరాంబమల్లికార్జునస్వామి, ఎన్ఎఫ్‌సీనగర్ శ్రీవిశ్వేశ్వరగి రిక్షేత్రం, ప్రతాపసింగారం భవానిచంద్రమౌళీశ్వరస్వామి ఆలయం,తదితర ఆలయాల్లో సాయంత్రం ప్రజలు పెద్ద సంఖ్యలో వెళ్లి కార్తీక దీపాలను వెలిగించారు.

మార్పు కోసమే షర్మిలమ్మ పాదయాత్ర

- వైఎస్సార్‌టీపీ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి.ఇబ్రహీం
- 3వేల కిలోమీటర్లకు పైగా కొనసాగుతున్న ప్రజాప్రస్థానం పాదయాత్ర

షాద్‌నగర్, నవంబర్ 8, (ప్రభాతవార్త) :
వైఎస్సార్‌టీపీ పార్టీ అధినేత్రి వైఎస్ షర్మిలమ్మ తెలంగాణ రాష్ట్రంలో అధికార మదాన్ని నిలదీస్తూ, ప్రజల పక్షాన నిలబడటానికే ప్రజాప్రస్థానం పాదయాత్ర చేపట్టారని వైఎస్సార్‌టీపీ పార్టీ షాద్‌నగర్ నియోజకవర్గ కోఆర్డినేటర్ ఎం.డి. ఇబ్రహీం అన్నారు. మంగళవారం ఆయన స్థానిక మీడియాతో మాట్లాడుతూ... వైఎస్ షర్మిలమ్మ పాదయాత్రతో రాష్ట్రంలో ప్రజలు పడుతున్న కష్టాలను తెలుసుకుంటున్నారని, ప్రజలకు అండగా ఉండటానికే వేల కిలోమీటర్ల పాదయాత్ర చేస్తున్నారని ఆయన పేర్కొన్నారు. ప్రస్తుతం రాష్ట్రంలో కుటుంబ పాలన నడుస్తుందని, ఈ కుటుంబ పాలనలో ప్రజలు నానా ఇబ్బందులు పడుతున్నారని ఆయన అన్నారు. ఉద్యోగాలు లేక ఎంతో మంది యువత నిరుద్యోగులుగా నిలుస్తున్నారని ఆయన ఆవేదన వ్యక్తం చేశారు. షర్మిలమ్మ పాదయాత్రలో మూడు వేల కిలోమీటర్లు పూర్తి చేసుకోవడం ప్రజల అభిమానంతోనే సాధ్యమైందని, ప్రజలే షర్మిలమ్మను నడిపిస్తున్నారని అన్నారు. వైఎస్సార్ ఆశయ సాధన కోసమే వైఎస్ షర్మిలమ్మ ఒక మహిళగా, ఒక వ్యవస్థగా, ఒక పార్టీ నాయకురాలిగా ప్రజల సమస్యలపై పోరాటం చేస్తుందని, ఆమె పోరాటంలో తాము సహితం పాలు పంచుకోవడం చాలా సంతోషంగా ఉందని అన్నారు. ప్రజల సమస్యలపై పోరాటం చేయడానికి వైఎస్ షర్మిలమ్మ వెంటే ప్రతి వైఎస్సార్‌టీపీ నాయకుడు, కార్యకర్త ఉంటాడని ఆయన పేర్కొన్నారు. రైతన్నలు, నిరుద్యోగులు, బడుగు బలహీన వర్గాల అభివృద్ధి కోసం షర్మిలమ్మ అలుపెరుగని పోరాటం చేస్తున్నారని ఆయన కొనియాడారు. రాబోయే రోజుల్లో తెలంగాణ రాష్ట్రంలో వైఎస్సార్ టీపీ పార్టీ అధికారంలోకి రావడం ఖాయమని, ప్రజలకు పూర్తి న్యాయం జరుగుతుందని ఆయన ఆశభావం వ్యక్తం చేశారు.

ప్రతి తెలంగాణ ఉద్యమకారులతో త్వరలోనే సమావేశం

-కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి,జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్

శామీర్‌పేట, నవంబరు 8, ప్రభాతవార్త
ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులతో త్వరలోనే సమావేశం నిర్వహిస్తున్నట్లు, రాజకీయ ఇబ్బందులపై చర్చించటం జరుగుతుందని కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి, జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. మంగళవారం ఆయన పలువురు టిఆర్ఎస్ నాయకులతో కలిసి మాట్లాడుతూ ప్రతి గ్రామంలో ఉన్న తెలంగాణ ఉద్యమకారులకు ఎదురవుతున్న రాజకీయ ఇబ్బందులను పరిష్కరించుకోవటానికి త్వరలోనే సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. ఉద్యమకారులు అంతా అసంతృప్తిలో ఉన్నందున వారి ఇబ్బందులను సిఎం కెసిఆర్, మంత్రి కెటిఆర్‌ల దృష్టికి తీసుకవెళ్లటానికి త్వరలోనే తెలంగాణ ఉద్యమకారులతో సమావేశం ఏర్పాటు చేస్తున్నట్లు వివరించారు. ఉద్యమకారులపై చైతన్యం చేయటం జరుగుతుందని, హక్కుల కోసం ప్రశ్నించటానికి చర్చించటం జరుగుతుందన్నారు. ప్రధానంగ తెలంగాణ ఉద్యమకారులు అణచివేతకు గురవుతున్నారని ఆయన ఆందోళన వ్యక్తం చేశారు. దీంతో టిఆర్ఎస్-బిఆర్ఎస్ పార్టీలు బలహీనపడే పరిస్థితి ఉందని ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. తెలంగాణ ఉద్యమంలో పనిచేసిన టిఆర్ఎస్ నాయకులకు గుర్తింపు కరువైందని, సమన్యాయం అందటం లేదని, పదవులు కూడ దక్కటం లేదన్నారు. కొందరు స్వార్థరాజకీయాలతో వారి ప్రయోజనాలతో ఉద్యమకారులకు ఇబ్బందులు కల్గుతున్నట్లు తెలిపారు. అమరవీరుల కుటుంబాలకు పూర్తి స్థాయిలో న్యాయం జరగాల్సిన అవసరం కూడ ఉందన్నారు. తెలంగాణ ఉద్యమ కారులకు ప్రభుత్వం, అధికార పార్టీ గుర్తించాల్సిన అవసరం ఉందని దీని కోసం ప్రత్యేకంగ తెలంగాణ ఉద్యమకారుల సమావేశం ఏర్పాటు చేయటం జరుగుతుందని ఎండి అఫ్జల్‌ఖాన్ పేర్కొన్నారు. దీనిలో ఆయనతో పాటు పలువురు పార్టీ నాయకులు, కార్యకర్తలు,కెసిఆర్ సేవాదళం నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.

శామీర్‌పేటలో మాట్లాడుతున్న కెసిఆర్ సేవాదళం రాష్ట్ర కార్యదర్శి,జిల్లా బిఆర్ఎస్ నాయకులు ఎండి అఫ్జల్‌ఖాన్,పాల్గొన్న నాయకులు

ఎమ్మెల్సీని సన్మానించిన టిఆర్ఎస్ నాయకులు

ఎమ్మెల్యేను సన్మానిస్తున్న టిఆర్ఎస్ నాయకుల దృశ్యం

తలకొండపల్లి నవంబర్8,ప్రభాతవార్త :
మునుగోడు ఉప ఎన్నికల్లో ఇంచార్జీగా ఎమ్మెల్సీ కసిరెడ్డి నారాయణరెడ్డి ఉండి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి గెలుపు ఎంతో కృషి చేశారని వారు ఇంచార్జీగా ఉన్న తుమ్మలపల్లి,రేవల్లి గ్రామాల్లో 265 ఓట్ల అధిక్యత సంపాధించి కూసుకుంట్ల ప్రభాకర్ రెడ్డి విజయం సాధించడంలో ఎంతో శ్రమించారని ఎమ్మెల్సీని నాంపల్లి మండల జడ్పిటిసి ఎవియన్ రెడ్డి,రేవల్లి సర్పంచ్ గోపాల్ రెడ్డి తదితర మండల నాయకులు కలిసి శాలువాతో ఘనంగా సత్కరించారు.

గీతామందిర్‌లో కార్తీక విశేష పూజలు

ఘట్‌కేసర్ గీతామందిర్‌లో అన్నదానం చేస్తున్న దృశ్యం

ఘట్‌కేసర్, నవంబర్ 8, ప్రభాతవార్త:
ఘట్‌కేసర్ మున్సిపల్ బాలాజీనగర్‌లోని గీతామందిర్‌లో కార్తీకమాసం సందర్భంగా విశేష పూజా కార్యక్రమాలు జరిగాయి. అఖండ హరేరామహరేకృష్ణ నామసంకీర్తన, కార్తీకదీపోత్సవం, రాధాకృష్ణుల అభిషేకం ఘనంగా నిర్వహించారు. భగవద్గీత పారాయణం, గురుపూజ మహోత్సవం, హరతి జరుగగా శ్రీసదానందయోగీశ్వర్లు (సంజీవయ్య) చతుర్మాహస్య మౌనదీక్ష విరమణ చేశారు. భక్తులు అధిక సంఖ్యలో వచ్చి ఆలయంలో స్వామిని దర్శించుకొని సాయంత్రం కార్తీకదీపాలను వెలిగించారు. కొండాపూర్‌కు చెందిన అన్నదాత యాదిరెడ్డి ఆధ్వర్యంలో కార్తీకపౌర్ణమి సందర్భంగా భక్తులకు అన్నదానం చేశారు.

మృతుడి కుటుంబానికి ఆర్థిక సాయం

తలకొండపల్లి నవంబర్ 8,ప్రభాతవార్త :
తలకొండపల్లి మండల పరిధిలోని వెల్జాల్ గ్రామానికి చెందిన ఎండి వజీర్ అలీ గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతు మరణించారు.ఈ విషయం తెలుసుకున్న ఉప సర్పంచ్ అజీజ్ ద్వారా తెలుసుకున్న జడ్పిటిసి ఉప్పల వెంకటేష్ తన ఉప్పల చారిటబుల్ ట్రస్ట్ ఆధ్వర్యంలో దహన సంస్కారాల కోసం 3వేల రూపాయలను అందజేశారు.అదే విధంగా వాస్డు సభ్యులు ద్వారా విషయం తెలుసుకున్న సర్పంచ్ సిఎల్ సంగీత శ్రీనివాస్ యాదవ్‌లు కూడా 3వేల రూపాయలు,టిఆర్ఎస్ మైనార్జీ సభ్యులు దస్తగిరి ద్వారా జిల్లా పరిషత్ కో ఆప్షన్ సభ్యులు ఎండి మూజీబుర్ రహ్మాన్ విషయం తెలుసుకొని రూ.3వేలను అందజేశారు.ఉప సర్పంచ్ అజీజ్ 2వేల రూపాయలు,ఎంపిటిసి మల్లెకెడి అంబాజీ రూ.1000లను అందజేశారు.ఈ కార్యక్రమంలో ఎంపిటిసి మల్లెకేడి అంబాజీ, ఉప సర్పంచ్ అజీజ్,నాయకులు ఎండి మహమూద్ సి.లింగం యాదవ్,వద్దే రాజు,ఎండి షకీల్,వార్డు సభ్యులు శ్రీరామ్,టిఆర్ఎస్ పార్టీ గ్రామ అధ్యక్షుడు శ్రీకాంత్,నాయకులు అభిలాష్,పరంధాములు, శ్రీశైలం,బాలయ్య, మల్లేష్, జగన్, తదితరులు పాల్గొన్నారు.

మనసులను హత్తుకునేలా విద్యార్థుల ప్రదర్శనలు

హైదరాబాద్, నవంబర్ 8,ప్రభాతవార్త: స్వాతంత్ర్యం, స్వేచ్ఛను పొందిన ఘడియలను గుర్తుచేసుకుంటూ విద్యార్థులు నిర్వహించిన ప్రదర్శనలు మనసులను హత్తుకునేలా చేశాయి. చిన్నారులు రెండువందల సంవత్సరాలు మన దేశాన్ని పాలించిన ఇంగ్లీష్ వారి నుంచి పొందిన స్వేచ్ఛను చూపిస్తూ చేసిన ప్రదర్శనలు అందరినీ ఆకట్టుకున్నాయి. ఈమేరకు మంగళవారం దక్రీక్ ప్లానెట్ సీడ్స్ పాఠశాల వార్షికోత్సవ కార్యక్రమాన్ని నగరంలోని పిజెఆర్ మైదానంలో నిర్వహించారు. ఈకార్యక్రమానికి ముఖ్యఅతిథిగా భారతీయం గొట్టిపాటి సత్యవాణి హాజరై జ్యోతి ప్రజ్వలన చేసి ప్రారంభించారు. ఈసందర్భంగా విద్యార్థులు కార్గిల్ యుద్ధ విజయం, రక్షణదళాల గూర్చి, అను ఆయుధ ఆవిష్కరణను సాధిచేందుకు చేసిన కృషిని ప్రదర్శించారు. అనంతరం ప్రధానోపాధ్యాయురాలు ప్రీతిరెడ్డి వార్షికోత్సవ నివేదికను సమర్పించారు.ఈకార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు పెద్దఎత్తున పాల్గొన్నారు.

వైభవంగా కార్తీక మాసం మహోత్సవాలు

చార్మినార్,నవంబరు 8 ప్రభాతవార్త : కార్తీక మాసం సందర్భంగా సోమవారం రాత్రి చార్మినార్ శ్రీ మహదేవ్ మందిరంలో కార్తీక మాసం మహోత్సవాలు అత్యంత వైభవంగా జరిగాయి.పాతబస్తీతో పాటు జంట నగరాల లోని వివిధ ప్రాంతాలకు చెందిన భక్తులు మందిరంలో పూజలు నిర్వహించారు.సోమవారం సాయంత్రం పూజలు జరిగిన అనంతరం మందిరంలో మహా అన్నకూట్ కార్యక్రమం జరిగింది.ఈ కార్యక్రమంలో చార్‌కమాన్ జెవెల్లర్స్ అండ్ షరాఫా అసోసియేషన్ ప్రతినిధులు అజయ్ కుమార్ అగర్వాల్‌తో పాటు పలువురు పాల్గొన్నారు.కాగా పాతబస్తీలోని ప్రాంతాలలో అన్నదాన కూట్ కార్యక్రమాలు జరిగాయి.

నేడు విద్యుత్ ఉండని ప్రాంతాలు

చార్మినార్,నవంబరు 8 ప్రభాతవార్త : విద్యుత్ మరమ్మతులు కారణంగా ఈ నెల 9వ తేదీ బుధవారం ఉదయం 11 నుంచి 1 వరకు హాసన్ నగర్, జూపార్కు రోడ్డు,శాస్త్రిపురం,మీరాలం చెరువు,రషీద్ కాలనీ,11 నుంచి 12 గంటలు వరకు ఉప్పుగూడ,తానాజీనగర్,లలితాబాగ్,అంబికానగర్,పటేల్ నగర్ తదితర ప్రాంతాలలో విద్యుత్ సరఫరాను నిలిపి వేయనున్నట్లు ఫలక్‌నుమా సిబిడి ఎడిఇ మధుసూధన్‌రెడ్డి తెలిపారు.

పేదల అభ్యున్నతి కోసం కృషి చేస్తున్న ప్రభుత్వం

చార్మినార్,నవంబరు 8 ప్రభాతవార్త : పేదల అభ్యున్నతి కోసం ప్రభుత్వం కృషి చేస్తున్నదని హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ అన్నారు.మునుగోడు ఉప ఎన్నికల్లో టిఆర్ఎస్ పార్టీ విజయం సాధించిన సందర్భంగా హైదరాబాద్ పార్లమెంట్ నియోజకవర్గం టిఆర్ఎస్ ఇంఛార్జి పుస్తె శ్రీ కాంత్ ఆధ్వర్యంలో మున్నూరుకాపు సంఘం ప్రతినిధులు,పలువురు టిఆర్ఎస్ నాయకులు రాజ్యసభ సభ్యులు వద్దిరాజు రవిచంద్రను కలిసి శాలువ కప్పి సన్మానంచారు.ఈ సందర్భంగా పుస్తె శ్రీ కాంత్ మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత టిఆర్ఎస్ ప్రభుత్వం పేద ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటు పడుతున్నదని తెలిపారు.ప్రజలు మునుగోడు ఎన్నికల్లో బిజెపికితగిన గుణ పాఠం చెప్పారని ఆయన తెలియజేశారు.ఈ కార్యక్రమంలో మాజీ చైర్మన్ పుట్ట పురుషోత్తం, మాజీ సర్పంచ్ కాశిరెడ్డి శ్రీను,టిఆర్ఎస్ నాయకులు పాల్గొన్నారు.

చంద్రగ్రహణంతో ఆలయాలు మూసివేత

హైదరాబాద్, నవంబరు 8 ప్రభాతవార్త : చంద్రగ్రహణం కారణంగా నగరంలో ఆలయాలు మూసివేశారు. ఈ ఏడాది చివరి చంద్ర గ్రహణం కనిపించింది. హైదరాబాద్‌లో చంద్ర గ్రహణం పాక్షికంగా కనిపించింది. ఈ సందర్భంగా ఆలయాలు మూసివేశారు. నగరంలో చంద్ర గ్రహణం మంగళవారం సాయంత్రం 5.40 గంటలకు ప్రారంభమై 7.26 గంటలకు ముగిసింది. అంటే గంట 46 నిమిషాల పాటు గ్రహణం కొనసాగింది. శ్రీనగర్ కాలనీ,హిమాయత్‌నగర్ లిబర్టీ, జూబ్లిహిల్స్‌లోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయాలు, చిక్కడపల్లిలోని శ్రీవేంకటేశ్వర స్వామి టెంపుల్, సికింద్రాబాద్ గణేష్ టెంపుల్, సంఘీ టెంపుల్, బిర్లాటెంపుల్, సికింద్రాబాద్ ఉజ్జయిని మహంకాళి టెంపుల్,జూబ్లీహిల్స్ పెద్దమ్మటెంపుల్, కట్టమైసమ్మ టెంపుల్, పాతబస్తీ భాగ్యలక్ష్మీ టెంపుల్, బల్కంపేట ఆలయాలు, చిలుకూరు బాలాజీ టెంపుల్, నల్లకుంటలోని శ్రీశృంగేరి శంకరమఠం ఆలయాలు మూసివేయబడ్డాయి. తిరిగి బుధవారం ఆలయాలు తెరుచుకోనున్నాయి.పుణ్యాహవచనం, ఆలయ శుద్ధి అనంతరం భక్తులకు దైవదర్శనం మొదలవుతుంది. ఇక..ఈ గ్రహణం సాయంత్రం పూట ఏర్పడుతుండటంతో అర్చక పండితుల సలహాల మేరకు పలువురు ఆహార నియమాలు పాటించారు.

జాతీయ స్థాయిలో రాణించాలి

కరాటే విద్యార్థులతో ప్రజా పత్రినిధులు, నాయకులు

జిల్లెడు చౌదరిగూడ, నవంబర్ 8,(ప్రభాతవార్త):
గ్రామీణ ప్రాంతాల్లోని యువత రాష్ట్ర, జాతీయ స్థాయిలో రాణించి మంచి పేరు ప్రఖ్యాతలు సంపాదించాలని టీఆర్ఎస్ మండల అధ్యక్షు డు హఫీజ్ అన్నారు. మండలంలోని పెద్ద ఎల్కిచర్లలో బ్రుస్‌లీ కుంగ్ ఫూ మార్షల్ ఆర్ట్స్ ఆధ్వర్యంలో నిర్వహించిన టోర్నమెంట్ కార్యక్రమం లో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా టోర్నమెంట్‌లో ప్రతిభ కన బరిచిన కరాటే విద్యార్థులకు ఆయన అభినందించారు. అనంతరం ఛాంపియన్‌సిప్ సాదించిన శివాజికి ప్రసంసా పత్రాలతో పాటు ట్రోపి అందజేశారు. విద్యార్థులు చదువుతో పాటు అన్ని క్రీడల్లో పాల్గొనాలని సూచించారు. ఈ కార్యక్రమంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల ప్రధా నోపాధ్యాయుడు రవిందర్‌రెడ్డి, సర్పంచ్ కమ్మరి భూపాలచారి, ఎంపిటీసీ మల్లెష్, కృష్ణ, శేఖర్, మాస్టర్ నందు, రమేష్, గోపాల్, వెంకటేష్, రత్నయ్య, శ్యామ్, రాధకృష్ణ, అంతయ్య పాల్గొన్నారు.

పంచాయతీ కార్మికులకు ఆర్థిక సహాయం

-ఉరేళ్ల సర్పంచ్ జాంగీర్

ఉరేళ్ల గ్రామ పంచాయతీ కార్మికులకు ఆర్థిక సహాయం అందజేస్తున్న సర్పంచులు జాంగీర్, వెంకటేశం గుప్తాలు

చేవెళ్ళ,నవంబర్ 8,ప్రభాతవార్త :
ఉరేళ్ల గ్రామ పంచాయతీ కార్మికులకు అర్ధిక సహాయం చేస్తామని ఉరేళ్ల సర్పంచ్ జాంగీర్ అన్నారు. మంగళవారం ఉరేళ్ల గ్రామ పంచాయతీ కార్యాలయంలో పనిచేసే గ్రామ పంచాయతీ కార్మికులకు దామరిగిద్ద సర్పంచ్ వెంకటేశం గుప్తా, రామన్నగూడ సర్పంచ్ శంకర్, మీర్జాగూడ సర్పంచ్ బీమయ్యలతో కలిసి అర్ధిక సహాయం అందజేశారు. గ్రామం లోని రోడ్డుకిరువైపుల పరిశుభ్రం చేస్తుండగా కార్మికులకు నగదును అందజేశారు. ఈ సందర్భంగా ఉరేళ్ల సర్పంచ్ జాంగీర్ మాట్లాడుతూ కార్మికులను అదుకుంటామన్నారు. గ్రామంలో పరిసరాలు శుభ్రంగా ఉంచడంతో పాటు గ్రామంలోని సమస్యలు పరిష్కరించడంలో కార్మి కుల పాత్ర కీలకమన్నారు. గ్రామ పంచాయతీ తరుపున కార్మికులను అన్ని విధాలుగా అదుకుంటామన్నారు.

నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజలు

యాచారం నవంబర్ 8,ప్రభాతవార్త :
మండలంలోని నంది వనపర్తి గ్రామాన్ని గ్రామ సర్పంచ్ ఉదయశ్రీ సహకారంతో దత్తత తీసుకుని అభివృద్ధి పథంలో నడిపిస్తున్న బిఎన్‌రెడ్డి ట్రస్టు చైర్మన్ బిలకంటి శేఖర్‌రెడ్డి పుట్టిన రోజు సందర్భంగా మంగళవారం గ్రామం లోని నందీశ్వర ఆలయంలో ప్రత్యేక పూజా కార్యక్రమాలు నిర్వహించారు. అనంతరం యాచారంలోని ప్రాథమిక ఆరోగ్య కేం ద్రంలో రోగులకు, బాలికల వసతి గృహంలో విద్యార్థినిలకు, బాలుర వసతి గృహంలో బాలురకు, గ్రామ పంచాయితీ సిబ్బందికి పండ్లు, స్వీట్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పలువురు నాయకులు, కార్యకర్తలు మాట్లాడుతూ బి